పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము, నిప్పుతున, నరముల బలహీనత, దగ, బ్లడ్ ప్రెషర్, వాతరక్తము, ఆయాసము మధుమేహము మొదలగు అన్ని జాడ్యములను హరించును. రక్తపుష్టిని, గుండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కాబడినది.

20 రోజుల మందు 40 పొట్లములు రు. 15-0-0 వి. పి. 1-0-0

ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరుకును. కేటలాగు ఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2. (ఫోన్ నెం: 818)

Regd. No. H-634

ఆంధ్రజనత

Andhra Janatha — సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం — Hyderabad.

పేజీలు: 7 నయాపైసలు



"నేటి సదవకాశాన్ని దేశ సేవకై సద్వినియోగం చేయండి"

కౌన్సిల్ ప్రారంభోత్సవంలో సభ్యులకు రాష్ట్రపతి ఉద్బోధ

హైదరాబాద్, జూలై 7

ప్రజలచేత అధికారంలోకి ఎన్నుకొనబడిన వారంతా ఈ అవకాశాన్ని తమ శక్తికొద్దీ వినియోగించుకొని దేశాభ్యున్నతికై పాటుపడాలనీ, ఈ విషయంలో వారు ప్రస్తుతతరం వారికే గాక, ముందు తరాల వారికి కూడా రుణపడే ఉంటారనీ భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈరోజున ఇక్కడ ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో అన్నారు.

ప్రారంభోత్సవం జ్యూబిలీ హాల్‌లో జరిగినది. ఎగువ సభ సభ్యులు 90 మందితోపాటు, శాసన సభ సభ్యులు, మంత్రులు, మధ్య ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యసభ డెప్యూటీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. కృష్ణమూర్తి, రాష్ట్ర తదితర అధికార, అనధికార ప్రముఖులు అనేకమంది ఉత్సవానికి హాజరైనారు.

రాష్ట్రపతి జ్యూబిలీ హాల్‌కు రాగానే రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు వారికి స్వాగతం ఇచ్చి సభా వేదిక వద్దకు తీసుకొని వెళ్ళారు. వేదికపై రాష్ట్రపతికి ఇరువైపులా రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆసీనులైనారు. శ్రీ సుబ్బరాజుగారికి రాజకీయరంగం కొత్త అయితే, విజయవాడలో ఒక వైద్య పరిశోధనాలయాన్ని నిర్వహించటంద్వారా ఆయన దేశానికి గొప్ప సేవచేస్తున్నారు అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకొనటంలో సభ్యులు ప్రదర్శించిన సద్భావం ఇక ముందుకూడా ప్రదర్శింప బడగలదని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ ఈ సభ ఎన్నికలు సరిగా జరగలేదని ఆరోపించారు. అయితే, అధ్యక్ష, ఉపాధ్యక్షపదవులకు అభ్యర్థులను నిర్ణయించేముందు కాంగ్రెస్ పార్టీ పక్షనాయకులతో సంప్రదించకపోవటం విచారకరమని ఆయనఅన్నారు.

శ్రీ సుబ్బరాజు తనకు జరిగిన గౌరవానికి సభ్యులకు కృతజ్ఞతాభివందనాలర్పించారు. కౌన్సిల్ మొదట్లో నుంచి సంప్రదాయాన్ని నెలకొల్పినందుకు, ఇక ముందు కూడా దానిని నిలబెట్టాలని శ్రీ సుబ్బరాజుగారు అన్నారు.

శ్రీయుతులు బాలోజీ నారాయణరావు, కె. మనోహరరావు, జి. బ్రహ్మయ్య, కే వెంకయ్య, టి. భగవాన్‌దాస్, జి రాజారావు, ఎమ్ వి. కృష్ణారెడ్డి, రామలింగరాజు, ఎ. రామారావు విశ్వనాథ సత్యనారాయణ, వి సత్యనారాయణరావు, శ్రీమతి కె. రామసుబ్బమ్మ, శ్రీమతి డి. లక్ష్మీబాయమ్మగారలు కూడా శ్రీ సుబ్బరాజుగారికి అభినందనలు అందజేశారు.

అంతకు ముందు శ్రీ గంగారామ్ శివ పాపిరెడ్డి సమూణస్వీకారంచేసారు.

నగరానికి శ్రీమతి ఇందిరాగాంధీ ఆగమనం

విమానాశ్రయంలో ఘనస్వాగతం

హైదరాబాద్, జూలై 7

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధీకి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి కమలా సంజీవరెడ్డి శ్రీమతి జ్ఞానకుమారి పాడా తదితరులు ఘనస్వాగత మిచ్చారు.

మహిళల శిక్షణా శిబిరానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 5

"జాతిని మేల్కొలపటంలో గ్రామసేవికలు ప్రముఖ పాత్రను నిర్వహిస్తారని" ఈరోజుసాయంకాలంహైదర్ షా కోటిలో గ్రామసేవికల శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటించారు.

గ్రామ సేవికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వంతెనవంటివారని ఆమె అన్నారు, మహాత్మాగాంధీగారి పదాలలో చెప్పాలంటే ఒక గ్రామ సేవికకు శిక్షణ ఇచ్చినట్టయితే ఒక పూర్తి కుటుంబానికి శిక్షణ ఇచ్చినట్టుఅవుతుంది అన్నారు. శ్రీలు లేకుండా చేసిన పనైనా అసంపూర్ణంగాను, నిరాధారంగానుండిపోతుందని ఆమెఅన్నారు. గ్రామసేవికలు తమ నిస్వార్థసేవతో భారత న్యాయకులు కన్నకలలను సాధించగలరని కూడా ఆమెఅన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ ఇక్కడికి రాగానే శ్రీమతి జ్ఞానకుమారి పాడా ఆమెను అహ్వానించారు, శిబిరంలోని వివిధ విభాగాలను ఆమెకుచూపించారు.

ఈ సందర్భంలో బాలికల సాంస్కృతిక కార్యక్రమం ఒకటి ఏర్పాటు చేయబడినది.

గవర్నర్ పత్నిమణి శ్రీమతి లలితా సచార్, మంత్రి శ్రీ మందుముల నర్సింగ్‌రావు, ఎ. పి. పి. సి. అధ్యక్షుడు శ్రీపిడతల రంగారెడ్డిగారలుకూడా ఈ సభకు వచ్చారు.

శ్రీమతి శేషమ్మ కృతజ్ఞత లర్పించారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ జి. సుబ్బరాజు ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, జూలై 8

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగా నేడు శ్రీ జి. సుబ్బరాజుగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ సుబ్బరాజుగారు దక్షిణ భారత రాష్ట్రాల సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా పనిచేస్తున్న ఉద్యోగులకు అనువర్తించదని శ్రీ భట్టం శ్రీరామమూర్తిగారు (సోషలిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిగారు తెలియచేశారు. చిన్న తరగతి ఉద్యోగుల జీతాలు పెంచటానికి కేంద్ర సహాయం అనే పథకం నుంచి

(మిగతా 2వ పేజీలో)



ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జూలై 7వ తేదీ నాడు జ్యూబిలీహాలులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం. పై చిత్రంలో ముందు వరుసలో కూర్చున్నవారు, (ఎడమ నుంచి) అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హన్మంతరావు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి.

ప్రభుత్వానికి అనుకూలంగా ప్రతిపక్షాల ఓటింగ్

రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో బహుశా తొలిసారి జరిగిన సంఘటన

హైదరాబాద్, జూలై 8

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చరిత్రలో బహుశా తొలిసారి నేడు పి. డి. ఎఫ్-కమ్యూనిస్టు ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వానికి అనుకూలంగా ఓటుచేశారు.

ఈ సంఘటన ఎస్టేట్ల రద్దు చట్టం క్రింద రూపొందించబడిన నిబంధనలు సవరించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక తీర్మానంపై డివిజన్ సందర్భంలో జరిగినది.

ఈ సవరణ ప్రస్తుతం చిత్తూరుజిల్లా పరుత్తణి తాలూకాలో ఉండి పటాస్కర్ అవార్డు కారణంగా మద్రాసు రాష్ట్రానికి బదిలీ చేయబడుతున్న కొన్ని గ్రామాలలోని, ఎస్టేట్లకు సంబంధించిన పరిపాలన, ఆస్తులు పార్లమెంటు చట్టం ద్వారా మద్రాసుకు మార్చబడే వరకు చెల్లుబాటు కలిపి ఉండేటందుకై ఉద్దేశించబడింది.

ఈ సవరణను ప్రతిపాదిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు పరుత్తణి తాలూకాలోని 97 ఎస్టేట్లలో నుంచి 75 మద్రాసుకు బదిలీచేయబడున్న ప్రాంతంలోఉన్నాయనిఅన్నారు ఇందులోనుంచి 19 ఎస్టేట్లకు తుది పరిపాలన ఇవ్వబడుతుంది. ఈ మొత్తం 46 ఎస్టేట్లు ఉంటుంది. ఈ సవరణ పరిపాలనను వాయిదా వేయడానికి మాత్రమే ఉద్దేశించినది.

మొదట ఈ సవరణపై వాయిస్ ఓటింగ్ జరిగినప్పుడు సవరణ ఓడిపోయిందని స్పీకర్ ప్రకటించారు. కాని తర్వాతడివిజన్ జరిగినప్పుడు పి. డి. ఎఫ్-కమ్యూనిస్టు, సోషలిస్టు స్వతంత్ర పక్ష సభ్యులతోపాటు 150 మంది సభ్యులు ప్రభుత్వంతో ఓటుచేశారు. సర్దుబాటు సమితిలో సభ్యులు మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

మరో సందర్భంలో వాకౌట్

హైదరాబాద్, జూలై 8

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈరోజున పి. డి. ఎఫ్-కమ్యూనిస్టు, సోషలిస్టు ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు, 9 మంది స్వతంత్ర పక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్నభూముల స్వాధీనీకరణ చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి కూడా విస్తరించడానికిగాను ప్రవేశ పెట్టబడిన ఒక అధికార బిల్లును ఉపసంహరించుకోవడానికి అనుమతికోరుతూ ప్రభుత్వం ఈరోజున సభలో ఒక తీర్మానం ప్రవేశ పెట్టినది. ఈ తీర్మానంపై డివిజన్ జరిగినప్పుడు ఓటింగ్‌లో పాల్గొనడానికి నిరాకరిస్తూ సభలో హాజరైన్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు, స్వతంత్ర సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.

అంతకుముందు ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్యగారు బిల్లును ఉపసంహరించుకోవాలనే అభ్యర్థనపై పునర్విచారణ జరపాలని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారికి విజ్ఞప్తి చేశారు

రెవెన్యూ మంత్రిగారు శ్రీ సుందరయ్యగారి సలహాను అంగీకరించలేదు. డివిజన్ జరగాలని పట్టుబట్టారు.

అప్పుడు సుందరయ్యగారు ప్రభుత్వం తనకు మెజారిటీ ఉన్నది గనక చట్టం వచ్చినట్టు చేయగలదని, తాము ఓటింగ్‌లో పాల్గొనినా లాభం లేదని అంటూ తమ పక్షం సభ్యులతో కలసి సభలోనుంచి వెళ్ళిపోయారు.

సోషలిస్టులు, స్వతంత్రపక్షాలసభ్యులు కూడా వారిని అనుసరించారు.

ఉపసంహరణ కారణం

ఆరంభంలో రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు బిల్లును ఉపసంహరించుకోడానికి అనుమతిని కోరినప్పుడు శ్రీ సుందరయ్యగారు అందుకు కారణమేమిటో తెలుసుకోగోరారు అప్పుడు మంత్రిగారు కారణం చెప్పవలసిన అవసరం తమకు లేదన్నారు.

శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ ఈ బిల్లు లాభదాయకమైనదని, మంచి పనులకోసం భూములను. స్వాధీనంచేసుకొనదలచినప్పుడు కష్టాలు ఉద్భవించకుండా ఇది తోడ్పడుతుందనిఅన్నారు. బహుశా ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాన్ని తెలంగాణాకు విస్తరించడానికి సంబంధించి మరొక బిల్లు పై స్పీకర్ ఇచ్చిన రూలింగ్ కారణంగానే ఈ బిల్లు ఉపసంహరించుకోదలచారేమోనని సుందరయ్యగారవ్వారు.

(ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం అమలులో ఉన్న భూముల అక్రమం ఆక్రమ

(మిగతా 4వ పేజీలో)

అసెంబ్లీ వాయిదా

హైదరాబాద్, జూలై 8

రెండు బిల్లులను ఆమోదించి తర్వాత నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అనిశ్చితంగా వాయిదా వేయబడినది

నేడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులలో మొదటిదికోర్టుఫీజులు, దావాల సంబంధించిన చట్టాన్ని సవరించటాని ఉద్దేశించబడినట్టిది. మూల చట్టంలో కోర్టుఫీజు, వ్యాజ్యాల మొత్తాన్ని లెక్కకట్టటానికి, రాబడి,అప్పులలో కోర్టుఫీజు నిర్ణయించటానికి నిర్వాట్లు జరిగినవి ఈ సవరణ బిల్లు ద్వారా కోర్టు ఫీజు రేట్లను సరళీకరణ పద్ధతి నాధారంగా నిర్ణయిస్తున్నారు

ఇక రెండవ బిల్లు ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న ఆరు కేంద్ర చట్టాలను, ఎనిమిది రాష్ట్ర చట్టాలను తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేయటానికి ఉద్దేశించబడినదిగా ఉభయ ప్రాంతాలలోని చట్టాలను సమన్వయ పరచటం ఈ బిల్లు ప్రధానోద్దేశం.

ఈబిల్లు చట్టంగా తెలంగాణా ప్రాంతానికి వర్తించబడిన కానూనులు: ఇవి: కేంద్ర చట్టాలు: (1) వ్యాయ నిర్వహణాధికారుల రక్షణ చట్టం; (2) అంతరాష్ట్ర రక్షణ చట్టం (3) జైళ్ళచట్టం (4) జైదీలచట్టం (5) పోలీసులో ప్రభుత్వ వ్యతిరేక ధోరణులను రెచ్చగొట్టే వారిని శిక్షించే చట్టం(3) హైదరాబాద విజ్ఞానాభివృద్ధి చట్టం.

రాష్ట్ర శాసనాలు. (1)పట్టణాలలో న్యూసెన్సు నిర్మూలన చట్టం (మద్రాసు) (2) మద్రాస్ బోర్స్టాల్ పాఠశాలల చట్టం (3) (మద్రాసు) నేరస్తుల నివాస చట్టం (4)మద్రాసు ట్రాఫిక్ కంట్రోలు చట్టం (5) మద్రాసు హోంగార్డుల చట్టం (6) అల్లర్ల నిరోధక చట్టం (మద్రాసు) (7) పశు, పక్షుల నిరోధక చట్టం (8) ఆంధ్ర సినిమాల చట్టం.

పై రెండు బిల్లులు ఎట్టిచర్చలేకుండా ఆమోదించబడినవి

తాజావార్తలు

హైదరాబాద్, జూలై 8

అసెంబ్లీనుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికలలో పార్టీ ఆదేశాలను ఉల్లంఘించిన సభ్యులలోనుంచి ఇద్దరు మంత్రులతో కలిసి మొత్తం కనీసం 8 మంది సభ్యులను సస్పెండ్ చేయాలని ఇటీవల నియమించబడిన ఉపసంఘం సిఫార్సుచేసినది

ఆ సభ్యుల పేర్లు ఇవి: శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ కె. ఓబుల రెడ్డి (వీరిద్దరు మాజీ మంత్రులు), డొడ్డ నర్సయ్య, జి. నారాయణ రెడ్డి, మహేంద్రనాథ్, వెంకటరత్నం.

—యు. పి. ఐ.

సమితికి పాకిస్తాన్ అంతిమ హెచ్చరిక?

నిర్ణీత గడువులోగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని కోరనున్నట్టు వార్త

లాహోర్, జూలై 7

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకోనున్న తర్వాతచర్య "ఒక నిర్ణీత గడువులోగా" ఈసమస్యను పరిష్కరించాలని ఐక్యరాజ్యసమితికి అంతిమహెచ్చరిక చేయడమేనని తెలుస్తున్నది.

అగడువులోగా సమితి ఈ సమస్యను పరిష్కరించనిపక్షంలో పాకిస్తాన్ తనకు తోచిన చర్యలు-శాంతియుతమైన వేకాని, మరోవిధమైనవేకాని-తీసుకొనడానికి ఆటంకం ఉండదని కూడా ఆ అంతిమ హెచ్చరికలో పాకిస్తాన్ హెచ్చరిక చేస్తుందట

పాకిస్తాన్‌పై చర్యతీసుకోనున్నట్టు శత్రుత్వం మీర్జా అంతరంగిక కార్యదర్శి శ్రీ షహీద్, కైరులోఉన్న కాశ్మీర్ విమోచనోద్యమ నాయకుడు చౌదరి గులాం అబ్బాస్‌కు తెలియజేసినట్టు ఒక స్థానిక పత్రిక వార్త ప్రచురించినది. ఆ పత్రికకు ఈ విషయం ఉన్నత అధికారవర్గాల ద్వారా తెలిసినదట.

శ్రీ షహీద్ నిన్న రావల్పిండి వచ్చారు. చౌదరి గులాం అబ్బాస్ రావల్పిండి కైరులోనే నిర్బంధించబడినారు.

డల్లెస్‌తో హేమర్ షెల్డ్ చర్చలు

వాషింగ్‌టన్, జూలై 8

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ సమితి కేంద్ర కార్యాలయ స్థానం నుంచినేడు విమానంలో ఇక్కడికి వచ్చి వెంటనే విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్‌తో రెండు గంటలసేపు సంభాషణలు జరిపారు.

తర్వాత లెబనాన్ పరిస్థితి గురించి చర్చ జరిగినదా అని విలేకరులు అడగగా అలా స్థూలంగా పరిశీలించామని హేమర్‌షెల్డ్ సమాధాన మిచ్చారు. ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనడం ఎందుకైనా మంచిదేనని కూడా ఆయన అన్నారు.

సంస్కృత విద్యా సమితికి కిషన్ ప్రసాద్ వంశీయుల గృహదానం

అల్వాల్‌లో రాష్ట్రపతి అధ్యక్షతన సభ

హైదరాబాద్, జూలై 8

సంస్కృతాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా కలదని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి ఈరోజున మహారాజా కిషన్‌ప్రసాద్‌గారి భవనాన్ని కేంద్ర సంస్కృత విద్యాసమితికి బహూకరించే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ భవనము, 17 ఎకరాల భూమి పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర మాజీ ప్రధాని అయిన కిషన్ ప్రసాద్ వంశీయులు ఒక సంస్కృత విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి గాను దానం చేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, మన దేశ సంస్కృతి అంతకూడా సంస్కృతం ద్వారానే వృద్ధిపొందినది కనుక సంస్కృతాన్ని ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్రపతి అన్నారు. ఈనాడు ప్రతివాడు అభివృద్ధి పరచుకొనడానికి వయస్కిస్తున్న ప్రాంతీయ భాషలన్నిటికీ మాతృభాష సంస్కృతమేనని ఆయన అన్నారు;

భారతీయ భాషలు ఆధునిక విషయాలను వ్యక్తపరచడానికి తగినవైజ్ఞానిక, సాంకేతిక పద సంపద, శాస్త్రసమూహ లేనందు కొందరు విమర్శిస్తారని, అని అలా ఉన్నాయంటే ఆ భాషలలో ఆవిషయాలను వ్యక్తపరచడానికి ప్రయత్నాలు జరగక పోవడం కూడా ఒక కారణమని రాష్ట్రపతి అన్నారు. కాని అలాటి పద జాలంతో మన భాషలను సంపన్నం చేసుకోవాలంటే మనం సంస్కృతం సహాయం పొందవలసి ఉం

(మిగతా 4వ పేజీలో)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

అదనపు కరువుభత్యం ఏర్పాటు ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలోని ఉద్యోగులకు వర్తించదు

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 8

నిజామ్ వ్యక్తిగత ఆస్తి కింద ఉన్న తోట భూములపై కూడా కౌల్దారీ చట్టంఅనువర్తించబడుతుందని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ పి. నరసింహారావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

హైదరాబాద్ జిల్లాలో నిజామ్ స్వంత ఆస్తి కింద మొత్తం 477 ఎకరాల తోటలు ఉన్నాయని ఆయన తెలియచేశారు, అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తూ సరదు తోటలలో పూర్వం నేద్యం చెసిన కౌల్దారెవరో తమ హక్కుల రక్షణకై కౌల్దారీ కమిషనుకు దరఖాస్తులు పెట్టలేదని రెవెన్యూ మంత్రి అన్నారు, ప్రస్తుతం ఆ భూములు కౌల్దారెవరికీ ఇవ్వబడలేదని ఆయన వివరించారు.

అదనపు కరువుభత్యం

ఇతర ప్రభుత్వోద్యోగులకు కల్పించబడిన ఆర్థ రూపాయల అదనపు కరువు భత్యం ఏర్పాటు ప్రభుత్వ వ్యాపార సంస్థలలోను, పారిశ్రామిక సంస్థలలోను పనిచేస్తున్న ఉద్యోగులకు అనువర్తించదని శ్రీ భట్టం శ్రీరామ మూర్తిగారు (సోషలిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిగారు తెలియచేశారు. చిన్న తరగతి ఉద్యోగుల జీతాలు పెంచటానికి కేంద్ర సహాయం అనే పథకం నుంచి

(మిగతా 4 వ పేజీలో)

సిలోన్ కలహాలలో 159 మంది మృతి

కొలంబో, జూలై 8

గత మే 26 జూన్ 28, తేదీలమధ్య సిలోన్‌లో రేగిన కుల కలహాలలో మొత్తం 159 మంది మరణించినట్టు ప్రధాని సోలమన్ బండార్‌నాయకే గత వారం ప్రజా ప్రతినిధుల సభలో తెలియచేశారు.

తమిళులు, సింహళుల మధ్య తారతమ్యం

సిలోన్ భాషా సమస్యకు సత్వర పరిష్కారాన్ని సాధించడానికిగాను తమిళులకు, సింహళులతో సమానంగా గుర్తించడమనే ప్రశ్న లేదని ప్రధాని బండార్ నాయకే ఈరోజున ఖండితంగా చెప్పారు.

ప్రవేశ పెట్టబడుచున్నవి....

బట్టల వ్యాపారంలో 100 సంవత్సరాల అనుభవంతో

"రామ్ డ్రెసెస్"

ఖర్చు తక్కువ. అందంగాను, శీఘ్రగాను ఉంటాయి

ఖచ్చితంగా సరిపోతాయి

ప్రొప్రయిటర్స్: ఎస్. బి. రామ్ అండ్ సన్స్

రెడీమేడ్ దుస్తులను తయారు చేయువారు, డీలర్లు

జిల్లాలలో ఏజంట్లు మరియు స్టాకిస్టులు కావలెను

రామ్‌దయాల్ సేథ్‌మల్

పొగాకు బజారు, సికింద్రాబాద్, ఫోన్: 6951

(A.A)

విళంబి నామ సంవత్సరం
బుధవారం, జూలై 9, 1958
ఆషాఢ బహుళ అష్టమి
అష్టమి సా॥ 5-19
రేవతి సా॥ 6-35
వర్జ్యం ఉ॥ 5-59 మొ॥ 7-45

ఆంధ్రజనత

టెలిఫోన్ నంబర్లు	
సంపాదక వర్గం	4805
మేనేజ్ మెంట్	4807

బుధవారం, జూలై 9, 1958

మైనర్ ఇరిగేషన్ పథకాలు

మైనర్ ఇరిగేషన్ పథకాలకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని ఇటీవల నగరంలో జరిగిన ప్రాంతీయ మైనర్ ఇరిగేషన్ సభ కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినది. అధికాహారోత్పత్తిని సాధించటంలో పెద్దపెద్ద ప్రాజెక్టులకన్న మైనర్ ఇరిగేషన్ పథకాల వల్ల త్వరితంగా ఫలితాలు చేకూరగల వన్నది నిర్వివాదాంశం. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా నిర్వహింప బడాలంటే దేశంలో సాధ్యమైనంత త్వరలో ఆహార కొరతను తొలగించటం అవసరమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇటీవల మరొకసారి హెచ్చరించారు. ఆహారం విషయంలో అతిశీఘ్రంగా స్వయం సమృద్ధతను సాధించటానికి రెండేరెండు మార్గాలు ఉన్నవి. ఒకవైపున భూమి నుంచి హెచ్చు ఫలసాయాన్ని రాబట్టడానికి, మరొకవైపున మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను వృద్ధి చేయటానికి కృషి చేయవలసి ఉన్నది. శ్రేష్టమైన విత్తనాలను, మేలిరకం ఎరువులను వాడటం ద్వారాను, సాగు పద్ధతులను అభివృద్ధి చేయటం ద్వారాను ఫలసాయాన్ని పెంచటానికి కృషి చేయటంతో పాటు, మైనర్ ఇరిగేషన్ సౌకర్యాల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించటంకూడా అత్యవసరం. మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను వృద్ధి చేయటానికి కొత్త పథకాలను చురుకుగా అమలు జరుపటంతో పాటు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సౌకర్యాలు దెబ్బతిన కుండాను లేదా నిరుపయోగం కాకుండాను చూడవలసి ఉన్నది. ఇందుకుగాను ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని నెలకొల్పటానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ సౌకర్యాలు లభ్యమైన భూమిపై అదనంగా సెస్సు విధించటం ద్వారాగాని, మామూలు బడ్జెట్ లో కొంత ధనం కేటాయించటం ద్వారాగాని ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ప్రాంతీయ సభ సిఫారసు చేసినది. రాష్ట్రప్రభుత్వాలు ఈ సిఫార్సును అమలు జరప గలవని ఆశిస్తున్నాము. ఇంతకు పూర్వం అమలు పరచిన మైనర్ ఇరిగేషన్ పథకాల ద్వారాను, సహజసిద్ధమైన వాటిద్వారాను లభ్యమయ్యే నీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు అంచనావేసి, అవి పూర్తిగా వినియోగింపబడేటట్లు చూసే బాధ్యత ఈ ప్రభుత్వ యంత్రాంగంపై ఉంచాలని కూడా ప్రాంతీయ సభ సూచించినది. అయితే, పంచాయతి సమితులు ఏర్పాటైన పోట్ల ఈ బాధ్యతను వాటికి అప్పగించటం శ్రేయస్కరం. బొంబాయి, మైసూరు ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు రాష్ట్రాలలో మొత్తం 35,000 చెరువులు దెబ్బతిన్నవని. వీటికి మరమ్మతులు చేయాలని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జైన్ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం చురుకుగా కొనసాగాలంటే, సాధ్యమైనంత వరకు ప్రజలకు ప్రాతనిధ్యం వహించే సంస్థలకు వాటి నిర్వహణ బాధ్యతను అప్పగించటం ఎంతైనా వాంఛనీయం. ఇక ఈ సంవత్సరం పైఐదురాష్ట్రాలలో తలపెట్టిన మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకు అదనంగా మరో 8 కోట్ల రూపాయలు అవసరమని, వాటి నిర్వహణకు గాను కేంద్రప్రభుత్వం తగు విధంగా ధనసహాయం చేయాలని ప్రాంతీయ సభ విజ్ఞప్తి చేసినది. కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని పాటించ గలదని ఆశిస్తున్నాం.

ఎగువసభ

ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ తొలి అధ్యక్షులుగా ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం అత్యంత హర్షదాయకమైన విషయం.

ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీ హనుమంతరావు పంతులు గారి పేరును వినని వారు ఉండరనటంలో అతిశయోక్తి లేదు. ముక్కోటి తెలుగు ప్రజల గౌరవాభిమానాలను చూరగొన్న ఆంధ్ర మహాపురుషులలో శ్రీ మాడపాటి ఒకరు. ముఖ్యంగా తెలంగాణా ప్రజలకు వారు చేసిన మహోత్కృష్టమైన సేవ చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. నిజాం ప్రభువుల నిరంకుశ పాలన క్రింద సర్వత్రాంధకారం అలముకొని ఉన్న రోజుల్లో ధైర్యంగా ముందుకు వచ్చి, ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి, ఆశా జ్యోతిని వెలిగించిన దివ్య పురుషుడు శ్రీ మాడపాటి. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు. నిజానికి ఆయన ఒక మహాసంస్థ. కౌన్సిల్ తొలి అధ్యక్షులుగా శ్రీ మాడపాటిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు కౌన్సిల్ సభ్యులు నిజంగా అభినందనీయులు.

సమయానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నగరంలో ఉండటం, ఆయన కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం చేయటం కూడా ఆంధ్రులఅదృష్టమనే చెప్పాలి. శాశ్వత సంస్థగా నిలిచి ఉండగల కౌన్సిల్ ఉత్తమ పార్లమెంటరీ సాంప్రదాయాలను నెలకొల్పటంలో నేమి, శాసన నిర్మాణ రంగంలో ముందు తరాల వారికి మార్గ దర్శకంగా ఉండే విధంగా వ్యవహరించటంలో నేమి ప్రస్తుత సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయవలసి ఉంటుందని రాష్ట్రపతి ఉద్బోధించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పడిన లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రస్తుత సభ్యులు గురుతరమైన ఈబాధ్యతను గుర్తించి, ప్రజాభ్యుదయానికి దోహదం చేయగల కట్టుదిట్టమైన, లోపరహితమైన శాసనాలను రూపొందించటంలో ఆదర్శ ప్రాయంగా వ్యవహరించ గలరని ఆశిస్తున్నాము.

గంగాధర పంచాయతి సమితి

శ్రీ కొండాలక్ష్మణ్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూలై 5

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్‌గారు కరీంనగర్ జిల్లాలో గంగాధర పంచాయతి సమితికి ప్రారంభోత్సవం చేశారు. అనేకమంది గ్రామస్థులు, స్థానిక శాసన సభ్యులు, జిల్లా ప్లానింగ్, అభివృద్ధి కమిటీ సభ్యులు హాజరైనారు.

సమితి కార్యక్రమాలు, విజయవంతంగా కొనసాగటానికి పరస్పర సహకారంతో పనిచేయవలసిందనీ, ఈ విషయంలో ఇంకా మోహాళా కమిటీ సిఫార్సులను అమలు పరచని రాష్ట్రాలకు మార్గదర్శకంగా ప్రవర్తించవలసిందని ముఖ్యంగా సమితి సభ్యులను, ప్రజలను ఉద్బోధిస్తూ శ్రీ లక్ష్మణ్‌గారు ప్రసంగించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ రంగారావు, శాసన సభ్యుడు శ్రీ జె. కొక్కారావు, శ్రీమతి నాగలక్ష్మీదేవి జిల్లా అధికార్లు కూడా ప్రసంగించారు

నూజివీడు సమితి

నూజివీడు పంచాయితీ సమితికి వ్యవసాయశాఖ మాన్యులు శ్రీ పి. కిష్మారెడ్డిగారు 1వ తేదీన ప్రారంభోత్సవంచేశారు. శాసన సభ్యుడు శ్రీ కె. అప్పారావుగారు ఈ సందర్భంలో అధ్యక్షత వహించారు. అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు సమావేశానికిహాజరైనారు. ఈసందర్భంలోనే వనమహోత్సవం కూడా జరుపబడింది.

ఆహార పదార్థాలు, వండ్లుపగైరా ఉత్పత్తి నిపెంచవలసిన అవశ్యకతను గురించి మంత్రి వర్యులు నొక్కివక్కాణించారు. సమితి అధ్యక్షుడు శ్రీ హెచ్. వరాదాచారి, జిల్లా కలెక్టర్, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, గార్లూహాడా ప్రసంగిస్తూ సమితి లక్ష్యములను బాధ్యతలను, విధులను పేర్కొన్నారు. సమాజ వికాస కార్యక్రమాభివృద్ధికై ఈకొత్త బాధ్యతను స్వీకరించటానికి ఉత్సాహంగా ముందుకు రావలసిందని వారు ప్రజలను ఉద్బోధించారు.

శ్రీకాకుళం

శ్రీ కాకుళం జిల్లాలోని గార పంచాయతీ సమితికి అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ డి. సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు; పంచాయతి సమితులను గురించి ఒక ఏకాంకిక ప్రదర్శించబడింది.

బోధన్ సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలకు ఆటంకం

పట్టాలు కొట్టుకు పోయిన కారణంగా

హైదరాబాద్, జూలై 8

ఇటీవల వర్షాలు హెచ్చుగా పడిన కారణంగా జానకంపేట-బోధన్ సెక్షన్‌లో కొంత మేర ఈ నెల 4వ తేది రాత్రి రైలుపట్టాలు ప్రవాహంలో కొట్టుకుపోయి, రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగినది.

అయితే, తిరిగి పట్టాలు వేయటం నిన్న సాయంత్రంతో పూర్తయినది నేటి ఉదయంనుంచి తిరిగి రాకపోకలు యథాప్రకారం కొనసాగ గలవని సికింద్రాబాద్ రైల్వే అధికారులు తెలియ చేస్తున్నారు.

ఇటలీలో రాకెట్ స్థావరాలు

ఆల్బేనియా హెచ్చరిక

మాస్కో, జూలై 5

ఇటలీలో తమకు రాకెట్ స్థావరాలు నెలకొల్పబడటం జరిగినట్లయితే ఆల్బేనియా తన దేశంలోకూడా అటువంటి స్థావరాలను నెలకొల్ప కోరుతుందని ఆల్బేనియా ప్రభుత్వం ఈరోజున ఇటలీని హెచ్చరించినట్టు సోవియట్ వార్తా సంస్థ 'టాస్' నేడు వెల్లడించినది.

రాకెట్ స్థావరాలను నెలకొల్పటానికి సంబంధించి అమెరికా ప్రభుత్వంతో ఇటలీ ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకోవటానికి ఉద్దేశిస్తున్నట్టు ఆల్బేనియా ప్రభుత్వానికి ఇటీవల కొంత సమాచారం అందినదని, అటువంటి చర్య ఆల్బేనియా స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి భంగం తప్పటమే గాక మొత్తం బాల్కన్ ప్రాంతం అంతటికి చిచ్చు పెట్టగలదని ఆల్బేనియా ప్రభుత్వం తన లేఖలో హెచ్చరించినదట.

శ్రీమతి ఇందిరాగాంధీకి మొన్న జూలై 7వ తేదీన బేగంపేట విమానాశ్రయంలో పుర ప్రముఖులు, బాలబాలికలు స్వాగత మిచ్చినప్పటి దృశ్యం.

కౌన్సిల్ ప్రారంభోత్సవం

(1వ పేజీ తరువాయి)

తర్వాత ముఖ్యమంత్రి లేచి నుంచుని కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం జరుపవలసినదిగా రాష్ట్రపతిని అభ్యర్థించారు.

తొలిసారిగా ఎన్నికైన ఎగువసభ సభ్యులందర్నీ ఉద్దేశించి ఆ సందర్భంగా చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు:

"కొన్ని శతాబ్దాల నిరావస్థానంతరం ఇటీవలనే మనలో కొంత కదలిక ప్రారంభమైనది, ప్రజలచేత అధికారంలోకి ఎన్నుకొనబడిన మనం అందరం ఈ అవకాశాన్ని దేశ సేవకై వినియోగించాలి. ఈ విషయంలో ప్రస్తుత తరం వారికే కాదు, ముందు తరాల వారికి కూడా మనం రుణపడి ఉంటాం.

"నేటి పరిపాలకులు కేవలం పరిపాలనను సంతృప్తి కరంగా సాగిస్తున్నామన్న విషయంలో సంతృప్తి పడటానికి వీలులేదు దేశంలో ప్రతి వ్యక్తియొక్క జీవితనిర్మాణం, మతం ఏదైనా సరే, దేశంలో అతడు ఏ భాగానికి చెందిన వాడైనా సరే, అతని ప్రయోజనాలకు దెబ్బ కలగకుండా చూడాలి అతని యోగక్షేమాలను ఆలోచించి అతని అభ్యున్నతికై పాటుపడాలి. మన పరిపాలనలో అతని యోగక్షేమాలకు భంగంవాటిల్లదనే అభిప్రాయాన్ని అతనిలో కలిగించాలి. మెజారిటీ ప్రజల అభిప్రాయాలకు మాత్రమే కాదు, ప్రతి మైనారిటీ ప్రజల యొక్క అభిప్రాయాలను వారు ఎంత తక్కువ సంఖ్యలో ఉన్నాసరే, మన్నించి తమ పరిపాలనలో వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వికాసానికి భాషా విషయకం కావచ్చు, సాంస్కృతికం కావచ్చు, ప్రాంతీయం కావచ్చు, ఏ విషయంలోనైనా సరే, సర్వవిధాలా కృషి జరుపబడుతుందనే అభిప్రాయాన్ని వారిలో కలిగించాలి.

"అంతేగాకనవభారతావనికి పునాదివేసే బాధ్యత కూడా వారిపై (నేటి పురపాలకులు) ఉన్నది. ప్రపంచంలో అత్యంత సువిశాలమైన ఒక శ్రేయోరాజ్యాన్ని అపునాదిపై వారు ప్రతిష్ఠించాలి.

"మహత్తరమైన కృషితో భారత దేశంలోని ప్రతివ్యక్తీ - ఎంత నిమ్నస్థితిలో ఉన్నవాడైనా సరే-ఒక భాగస్వామి ప్రతి వ్యక్తి తన నియమిత కర్తవ్యాన్ని నిర్వహించాలి ప్రజా ప్రతినిధులైన వారు ఈ విషయంలో ప్రజలను ఉత్తేజపరచినవభారతావనికిపునాదులువెయ్యటం అనే బృహత్తర కార్యక్రమానికి, మనం సర్దేశించుకొన్న లక్ష్యం సఫలం కావటానికి తమ జీవితాలను వారు అంకితం చేసేటట్లు ప్రోద్బలించి ముందుకు నడిపించాలి."

కౌన్సిల్‌కు ఎన్నికైన సభ్యులందర్నీ అభినందిస్తూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో శాసన నిర్మాణం అన్నది నానాటికి క్లిష్ట రూపం ధరిస్తున్నదని రాష్ట్రపతి అన్నారు. దానికి సంబంధించిన సమస్యలు కూడా తీవ్రతర మౌతున్నాయని ఆయన అన్నారు. దగువ సభలో, ఆమోదించబడిన శాసనాలను సవరించటానికి గాను ఎగువ సభలు ఉండటం అవసరమే. అన్న పాతఅభిప్రాయానికి ప్రస్తుతం బహుశ అంత ప్రాముఖ్యత లేకపోవచ్చు. అయినప్పటికీ, ప్రస్తుత అధునాతన ప్రపంచంలోని అనేక అవసరాల దృష్ట్యా ఎగువ సభలు ఉండటం ప్రయోజకరమేనని ఆయన అన్నారు మైనారిటీ ప్రజల ప్రతినిధులుగాని వివిధ రంగాలలో ప్రత్యేక అనుభవం, విజ్ఞానం కలిగి ఉన్న వ్యక్తులుగాని శాసన నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొని, పరిణితితో కూడిన సహాయ సహకారాలు అందజేయటానికి ఎగువ సభలు అవకాశం కల్పిస్తున్నవి.

"ప్రజాభివృద్ధి వ్యాన్ని చక్కదిద్దటానికి గాను శ్రద్ధగా ఆలోచించి కట్టుదిట్టమైన శాసనాలు చెయ్యటమే శాసనసభల ప్రధాన కర్తవ్యం, దీన్ని నిర్వహించటంలో అనుభవజ్ఞులు, విజ్ఞానవంతుల సహకారాన్ని దేశం పోగొట్టుకొనజాలదని" ఆయన అన్నారు.

తర్వాత రాష్ట్రపతి తన ప్రసంగంలో ఆంధ్రరాష్ట్రం అవతరించినప్పుడు 1957 లో తాను అన్నిమాటలను తిరిగి ఒకసారి పునరుద్ఘాటించారు.

'ఒక ప్రత్యేక రాష్ట్రం అవతరించటంతో దానిని కోరిన ప్రజలపై కొత్త బాధ్యతలు పడ్డాయనీ, ఎందువల్లనంటే దానిని పురస్కరించుకొని చేయబడిన చట్టసంబంధమైన ఏర్పాట్ల లక్ష్యం ప్రజలకు సేవచేయటంలో ఒక ఉన్నతమైన అంతస్తును అందుకోవటమేనని అనాడు ఆయన అన్నారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో ఈ విషయాన్ని తిరిగి పేర్కొని ఐదేళ్ళ కితం తాను అన్న మాటలను ఇప్పటి పరిస్థితులకు అన్వయించి చూస్తే వాటికి ఒక కొత్త బలం చేకూరిందని ఆయన అన్నారు.

"భారత దేశంలోని ప్రధానమైన రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్ర ప్రదేశ్ ఇప్పుడు అభ్యుదయ పథంలో పురోగమించటానికి తగిన హంగులన్నీ చేకూర్చుకున్నది. అపారమైన ప్రకృతి సంపత్తి, దానిని వినియోగంలోకి తీసుకురావటానికి తగిన మానవ శక్తి కలిగి ఉజ్వల భవిత వ్యానికి అవసరమైన సాధనాలన్నీ ఆంధ్ర ప్రదేశ్ కలిగి ఉన్నది సుదీర్ఘమైన సముద్రతీరం, మంచి కట్టుదిట్టమైన హార్బర్ తో పాటు, ఇండియాలోని ఒకే ఒక నౌకా నిర్మాణాశయాన్ని కూడా ఆంధ్ర ప్రదేశ్ కలిగిఉన్నది. కృష్ణా, గోదావరి, వాటి ఉపనదుల ఎత్తైతలాలతో తడిసి అత్యంత సారవంతమైన భూమిని కూడా కలిగి ఉన్నది.

"సమీప భవిష్యత్తులోనే మీ నదులన్నిటికీ ఆనకట్టలుకట్టి తద్వారా హెచ్చు ఇరిగేషన్ సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను పొంద బోతున్నారు.

"ఇక అపారంగాఉన్న పారిశ్రమిక అవకాశాలను ఇప్పుడు వెలుగులోకి తెచ్చుకోవలసి ఉన్నది" అని అన్నారు డాక్టర్ రాజేంద్రప్రసాద్.

'ఆంధ్రప్రజల కార్యదక్షత, 'గర్వించదగిన వారసత్వాన్ని గూర్చి ప్రస్తావించి ఆంధ్రుల ఘనతయైన చరిత్ర కేవలం రాష్ట్ర ప్రజలనే గాక మొత్తం దేశాన్నే సంచలితం చేసినదని రాష్ట్రపతి అన్నారు. భారత సంస్కృతిని పరిఢంపి దేశదేశాలకు దాని ప్రభావాన్ని విస్తరింపజేయటంలో నేటి యువరాంధ్రం వాటితొలిశతాబ్దాలతో ఆంధ్రులు గావించిన కృషి గణనీయం అని కూడా ఆయన అన్నారు. ఇటువంటి ఘనమైన లక్షణాలు కలిగి, వీటికి అండగా అనేకానేకమైన వస్తుసాధనలు, కొత్త కొత్త అవకాశాలు కలిగి ఉన్న ఆంధ్ర ప్రజలు ఉజ్వలమైన భవిత వ్యాన్ని సకల భోగభాగ్యాలతో కూడిన మంచి కాలాన్ని ఆశిస్తున్నారంటే అది హద్దుదాటి ఆశించటంకాదని, ముమ్మాటికీ వాస్తవమని నోచుకున్నారని రాష్ట్రపతి అన్నారు.

ఈ సమయంలో ప్రతిష్ఠించటంలో ప్రధాన సంధానకర్తలు కావటం ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యుల అదృష్టం అని కూడా ఆయన అన్నారు.

"కొత్తగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర శాసనసభ నిర్మాణంలో ప్రశంసనీయమైన కృషి సలిపి రాష్ట్ర పరిపాలనా నిర్వాహణలో అమూల్యమైన పాత్ర వహించ గలరని ఆశిస్తున్నారు. దేశానికి సేవ చేయటంలో ప్రతి ఒకరు ఉత్తేజవంతమైన జీవితాలను గడపగలరని ఆకాంక్షిస్తున్నాను."

పై వాక్యాలతో రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని ముగించారు.

సంజీవరెడ్డి ప్రసంగం

కౌన్సిల్‌కు ప్రారంభోత్సవం జరుపవలసినదిగా రాష్ట్రపతిని ఆహ్వానిస్తున్న

(మిగతా 4వ పేజీలో)

కౌన్సిల్ తొలి అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి ఏకగ్రీవ ఎన్నిక

ముఖ్యమంత్రి ప్రభృతుల అభినందనలు

హైదరాబాద్, జూలై 7

ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ తొలి అధ్యక్షుడుగా ఆంధ్ర పితామహా శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ తొలి సమావేశం నేడు ఉదయం శాస్త్రోక్తమైన అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది.

మొట్టమొదట శ్రీ బ్రహ్మయ్యగారు కౌన్సిల్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

మొట్టమొదట ప్రమాణస్వీకారం చేసినవారు హైదరాబాద్ మాజీ మంత్రి నవాబ్ తైన్‌యార్ జంగ్ బహద్దుర్. ఆతర్వాత, మరొక మాజీ మంత్రి, ప్రముఖ రాంధ్రుడు ప్రయాణ స్వీకారం చేశారు అటుపిమ్మట ఆక్షర క్రమంలో తక్కిన సభ్యులచే శ్రీ బ్రహ్మయ్యగారు ప్రమాణ స్వీకారం చేయించారు. నలుగురు తప్ప తక్కిన 88 మంది సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేసారు.

ఎగువ సభకు 88 మంది అసెంబ్లీ నియోజకవర్గం నుంచి, మరో 38 మంది స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి, పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుంచి చెరొక ఎనిమిది మంది ఎన్నుకోబడగా, మిగిలిన 12 మందిని గవర్నర్ నామినేట్ చేసిన విషయం పాఠకులకు విదితమే. పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గాలలో రాజకీయ పార్టీలు పోటీ చేయలేదు.

ఎగువసభలో ప్రస్తుతం పార్టీ బలాలు ఈ విధంగా ఉన్నవి: కాంగ్రెస్ 41; కమ్యూనిస్టులు 11; సోషలిస్టులు 2; మిగిలిన వారంతా స్వతంత్రులు. అయితే, స్వతంత్రులలో 7 మంది కాంగ్రెసు పార్టీ సభ్యత్వం కొరకు దరఖాస్తులు పెట్టుకొన్నారు పట్టభద్రుల నియోజకవర్గం (సర్కార్ జిల్లాలు) నుంచి ఎన్నికైన శ్రీ అవసరాల రామారావుగారు తాను జన సంఘం సభ్యుడనని ప్రకటించారు. (అసెంబ్లీలో మాత్రం జనసంఘం సభ్యులు ఎవరూలేరు)

శ్రీ హనుమంతరావుగారు కౌన్సిల్ అధ్యక్షుడుగా ఎన్నికైనట్టు ప్రకటించిన వెంటనే సభానాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు; కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ హర్షధ్వనులమధ్య ఆయన సభాపతిగా పీఠం వద్దకు తీసుకొని వెళ్ళారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలలో శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఆంధ్ర దేశానికి చేసిన అమోఘసేవకు, సాటిలేని వారి త్యాగానికు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జోహారు లర్పించారు.

అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ కాళేశ్వరరావుపంతులుగారిని, కౌన్సిల్ అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి హనుమంతరావుగారిని పొంద గలగటం ఆంధ్రుల అదృష్టమని శ్రీసంజీవరెడ్డి అన్నారు.

ముక్కోటి ఆంధ్రుల గౌరవాభిమానాలను చూరగొన్న మహా పురుషులలో శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఒకరని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ అన్నారు. ఫ్యూడల్ రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్‌లో సర్వత్రా అంధకారం ఆవరించుకొని ఉన్న రోజుల్లో శ్రీ హనుమంతరావుగారే ఆశాజ్యోతిని వెలిగించారని ఆయన అన్నారు.

ఆతర్వాత శ్రీమాడపాటిని అభినందిస్తూ మరో 27 మంది ప్రసంగించారు.

సభ్యుల అభినందనలకు కృతజ్ఞత తెల్పుతూ, సభా గౌరవాన్ని నిలబెట్టవానికి, అందరికీ న్యాయం జరిగేటట్టు చూడటానికి శక్తివంచన లేకుండా కృషి చేయగలనని శ్రీ హనుమంతరావు పంతులుగారు అన్నారు.

సేవింగ్స్ సర్టిఫికెట్ల అమ్మకం

వాణిజ్య సంస్థల ద్వారా కూడా సాగించటానికి ఏర్పాట్లు

మద్రాస్, జూలై 7

స్మాల్ సేవింగ్ సర్టిఫికెట్లు సేవింగ్స్ పథకాలను కేవలం పోస్టు ఆఫీసుల ద్వారానే గాక వాణిజ్య సంస్థల వారి ద్వారాగా కూడా అమ్మడానికి ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక వ్యాపారాల శాఖ ఉప మంత్రిణి శ్రీమతి సారదేశ్వరి సిన్హా నేడు ఇక్కడ దక్షిణ ఇండియా వాణిజ్య, పారిశ్రామిక మండలిలో అన్నారు.

సేవింగ్ సర్టిఫికేట్లను అమ్మటం విషయంలో కేవలం పోస్టు ఆఫీసులకు మాత్రమే అధికారం ఇస్తున్న ప్రస్తుత చట్టం తగిన విధంగా సవరించబడుతుందనీ, వ్యాపారస్తులు, పారిశ్రామికులు ఈ పథకాన్ని విజయవంతం చేయటంలో తోడ్పడాలనీ ఆవిడ అన్నారు.

కళాకారులకు సంగీత నాటక ఎకాడమీ సహాయం

హైదరాబాద్, జూలై 8

దిగువ పేర్కొన్న కళాకారులకొక్కొక్కరికి 1958 జూలై నుండి నెలకు రు. 25 లు పారితోషికం ఇవ్వటానికి ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ నిర్ణయించినది: ప్రస్తుతానికి యీ పారితోషికం 1959 మార్చినెల వరకు మంజూరు చేయబడినది.

శ్రీయుతులు, వాజిపయాజుల సుబ్బయ్య, ఉంగుటూరు, భాగవతార్; కడియాల రత్తయ్య, గుంటూరు నటకుడు; శాకుమాను నాగభూషణం, తెనాలి, నటకుడు; వారణాసి భద్రాద్రి, విజయపురం, నటకుడు; పిప్పళ్ళ రామరామకృష్ణారావు, మొగల్తురు, నటకుడు; కృత్తివెంటి సుబ్బారావు ఏలూరు, నటకుడు; పసుపులేటి రంజయ్య, ఏలూరు, నటకుడు; విద్వాన్ కందా రామయ్య, తెనాలి, గాయకుడు, నారిపూడి నాగులు, సంగడిగుంట, వాగస్వర విద్వాన్, బాపురావు. హైదరాబాద్, నిజాం విద్వాన్,

కస్టమ్స్ శాఖ ఉద్యోగులు

హైదరాబాద్, జూలై 7

కస్టమ్స్ శాఖ నుండి తీసివేయబడిన లేక రిక్రైరైన ఉద్యోగులందరూ పెన్షన్ లేక గ్రాట్యూయిటీ కొరకు దరఖాస్తులను సెప్టెంబరు 30వ తేదీలోగా సమర్పించాలని ప్రకటించ బడింది 24-10-57 గల కస్టమ్స్, శాఖ కమిషనర్ ప్రకటన ఇప్పుడు రద్దు అయింది

నేపనలిస్టు పార్టీ

హైదరాబాద్, జూలై 7

రాష్ట్ర నేపనలిస్టు పార్టీ నాయకులు, ఎం. ఎల్. ఏ. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తమకు ఇంతవరకు తెలియ చేయలేదని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు నేడు ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు

నేపనలిస్టుపార్టీ రద్దయినట్టు లిఖిత కార్యక్రమంగా తమకు తెలిపినట్టయితే, దీనిగురించి అవసరమైన మార్పులు చేయగలమని అన్నారు.

బారిసరు పరీక్షలో ఉత్తీర్ణులైన భారతీయులు

హైదరాబాద్, జూలై 8

ఇంగ్లండులో బారిస్టరు పరీక్షయందు ఇటీవల ఉత్తీర్ణులైన వారిలో ఈ క్రింది భారతీయులున్నారు. వారి పేర్లు. ఎన్. కుమార్ (పాట్నా), ఆర్. ఎల్లాలిబ్ (బొంబాయి), బి. కె. బెహూరా (ఒరిస్సా), సి.డబ్ల్యు. మాస్కారెన్‌హాస్ (ప. బెంగాల్), కె. సి. దేశాయ్ (బొంబాయి), జి.ఎ. షా (పూనా), ఎన్. దలాల్ (బొంబాయి).

హైదరాబాద్, జూలై 7

జూలై 6వ తేదిన శ్రీమాన్ అధ్యక్షులు బి. యం. రాజగారు నగరం దళిత జాతీయ సంఘానికి చెందిన శ్రీ ఏ. రామదాసు గారిని హైద్రాబాద నగర దళిత జాతీయ సంఘమునకు కార్యదర్శిగా నిర్ణయించినారు.

బంగారు, వెండివస్తువులు, నగలు మీరు అమ్మదలచినగాని లేక కొనదలచినగాన నగరంలో ఖ్యాతి గాంచిన మాపావువద్దకు విచ్చేయండి

ఎల్. బుర్హాన్ పర్ షాద్
సంఘీ జ్యూయలర్
గుల్జార్ హౌస్, కాళికమానోలోడ్
హైదరాబాదు: ఫోన్, 6917

హైద్రాబాదు నగరంలో
బోర్డింగు మరియు లాడ్జింగుకై
విచ్చేయండి
రాయల్ హోటల్
నాంపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా
హైద్రాబాద్
ఫోన్ నెం: 5403 వ్యవస్థాపన: 1928
ROYAL HOTEL
Opp: Nampalli Railway Station
Hyderabad
సౌకర్యవంతమైన ఏకైక కేంద్రం
ప్రతి గదిలోను స్నానం మొదలైన వాటికి ఏర్పాట్లు ఉన్నాయి
(Khan & Son)

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రభుత్వ పరీక్షలు, 1958 అక్టోబరు

ప్రకటన నెంబరు 212-ఎఫ్. 2/59, తేది 8-7-1958

ఇందు మూలముగా ప్రకటించునదేమనగా ఇదివరకటి హైద్రాబాద్, ప్రాంతీయ భాషా పరీక్షా నిబంధనల క్రింద, ఇదివరకటి హైద్రాబాద్ తోరల్ గవర్నమెంటు సర్వీసు ఉద్యోగులతో సహా మాజీ హైద్రాబాద్ ప్రభుత్వోద్యోగులకు, 1953 అక్టోబరు 28వ తేదీన, ఆ తర్వాత రోజులందు ఒక పరీక్ష జరుగును. పరీక్ష జరిగే సరియైన తేదీ, స్థలము తర్వాత ప్రకటించబడును.

నిర్ణీత ఫారములపై దరఖాస్తులు,

ఎన్. జి. ఓ. లకు తాత్కాలిక సహాయం

బ్రహ్మానందరెడ్డి కమిటీకి విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, జూలై 5

తాత్కాలిక సహాయంగా ఎన్ జి ఓ. లందరికీ కరువు భత్యాన్ని నెలకు 12 రూపాయలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఓ ల సంఘం జీతాల కమిటీకి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరింది.

అర్థిక శాఖ మంత్రి శ్రీ కే బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతను ఈ జీతాల కమిటీని రాష్ట్రప్రభుత్వం ఇటీవల యేర్పరిచిందని పాఠకులకు తెలిసే ఉన్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాలకు భంగం కలుగకుండా ప్రభుత్వోద్యోగుల జీతాల వ్యవస్థను గూర్చి పరిశీలించాలని ఈ కమిటీ కోరబడింది. ఈ కమిటీ, ప్రభుత్వసూచనలు చేయబడింది

జీతాల కమిటీ నివేదికను సమర్పించడానికి 6 నెలలు పట్టవచ్చునని, ఆ నివేదికపై ప్రభుత్వం నిర్ణయాలు చేయడానికి ఇంకా కొంతకాలం పట్టుతుందనీ, కమిటీని నియమించి ఇప్పటికి రెండు మాసాలైందని ఎన్. జి. ఓ ల సంఘం తమ విజ్ఞాపనలో అంటున్నది. కనుక ఈ ఉభయుల మధ్యా ఎట్టి 'కాల క్రమేణా నివారణగా మేము ఒక విధముగా, చూపకూడదు' అని విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తాము అని విజ్ఞాపన పత్రం అంటున్నది.

ది సిర్పుర్ పేపర్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)

మేనేజింగ్ ఏజెంట్లు:-

బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సహజసిద్ధమైన సిల్కుకు ప్రత్యామ్నాయంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రాంగల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి * మన్నికైనవి

తేలికైనవి * ప్రకాశవంతమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం

ఆకాశవాణి పాఠశాలల కార్యక్రమాలు

హైదరాబాద్, జూలై 8

ఆంధ్ర ప్రదేశ్‌లోని పాఠశాలల కొరకు ఆకాశవాణి కార్యక్రమాలు ఈ జూలై 7 వ తేది నుంచి ప్రారంభించబడి, విద్యారంగాభివృద్ధికి ఆకాశవాణి ద్వారా లభించుతోందట యీ పాఠశాల కార్యక్రమాలు పనిచేసే రోజులలో ప్రతిరోజూ మధ్యాహ్నం 2-30, 2-50 3-00 3-30 గంటలకు యీ కార్యక్రమం ప్రసారం చేయబడుతుంది హైదరాబాద్, విజయవాడ, మద్రాసు కేంద్రాలనుండి వినవచ్చు.

అమెరికన్ ఎక్స్‌ప్లోరర్లు సేకరించిన శాస్త్ర సమాచారం

డెట్రాయిట్, జూలై 5

ఎయిర్‌ఫోర్స్ అఫ్ మిషనలో ఒక సైనిక ప్రత్యేక ఆయుధాల అధికారి ప్రసంగిస్తూ "మనం అంతరిక్షంలో విహరించే ముగ్గురు అక్కడి పరిస్థితులను గురించి తెలుసుకోవలసిన విజ్ఞానాన్ని సమకూర్చుటలో అమెరికా పంపిన కృత్రిమ ఉప ఉపగ్రహాలు ఎంతో అమూల్యమైన సేవ చేసినవి" అని అన్నారు

సైన్యానికి సంబంధించిన పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాల శాఖాధిపతి ప్రత్యేక ఆయుధాల డైరెక్టరు మేజర్ జనరల్ జాన్ బి డాలీ ఇటీవల ఆక్షబ్బులో మాట్లాడుతూ పైవిషయాలు వ్యక్తం చేసారు ఆ కార్యక్రమాచరణలో సైన్యం నిర్వహిస్తున్న ప్రస్తుత చర్యలను వర్ణిస్తూ, జనవరి 31వ తేదీని మొదట ఎక్స్‌ప్లోరరును, మార్చి 26వ తేదీని మూడవ ఎక్స్‌ప్లోరరును సైన్యం అంతరిక్షంలోనికి పేల్చిన విషయాలు జ్ఞప్తికి తెచ్చారు.

ఆ రెండు ఉపగ్రహాల మూలంగా శాస్త్రజ్ఞులు తెలుసుకున్న విషయాలను డాలీ ఈ విధంగా తెలియపరిచారు;

"1. భూమికి 280 మైళ్ళ ఎత్తున ఉన్న వాతావరణం సాంద్రత, ఉపగ్రహాలను పంపకముందు ఊహించిన దానికంటే 14 రెట్లు అధికంగా ఉంటుంది.

"2. 600 మైళ్ళ ఎత్తున రేడియేషన్ శక్తి, అనుకొన్నదానికంటె నూరు రెట్లు అధికంగా ఉంటుంది. అంతరిక్షంలోకి పంపబడే మనుషులు పరికరాలు ఆ రేడియేషనుకు తట్టుకోగలిగిన రక్షణతో వెళ్ళాలి.

"3. మొదటి ఎక్స్‌ప్లోరర్ సేకరించిన సమాచారాన్ని అనుసరించి తేలిన విషయమేమిటంటే, ఉపగ్రహంలోపలి శీతోష్ణ స్థితిని మానవుడు అతువులో ఉంచగలడు. దానిలోని శీతోష్ణ స్థితి 32,100 ఫారన్ హీట్ డిగ్రీల మధ్య ఉంచ బడింది.

"4. వాతావరణం, భూ ఆకర్షణ శక్తిలోని విపరీతాలు, భూ గణిత శాస్త్రం భూ ఉపరితాగ విషయాలను గురించిన మాతన సమాచారం అంతరిక్షం నుంచి అందిన రేడియో ప్రసారాల మూలంగా ఎంతో తెలిసింది

"5. అంతరిక్షంలో ఉల్కల ప్రభావం మూలంగా అక్కడ ప్రయాణం చెయ్యటం ఎంత కష్టసాధ్యమో తెలుసుకునేటందుకు మూలాధారమైన సమాచారం తెలిసింది. పోలీస్ తోకచుక్కకక్షలో సంచరిస్తున్న సూక్ష్మ ఉల్కల సమూహం ద్వారా ప్రయాణం చేయటం మూలంగా మూడవ ఎక్స్‌ప్లోరర్ దెబ్బ తిన్నట్లు కొన్ని సూచనలు కనిపించినవి."

సంక్షిప్త వార్తలు

మాస్కో, జూలై 6

గత నెల జూన్ 17వ తేదీన ఫ్రాన్స్ దేశంలోని ఫ్రెంచి నగరమైన నీస్ మొదలు 9 మంది వైద్యులు) సోవియట్ ప్రభుత్వం ఈ రోజున తిరిగి అప్పగించినట్లు టాస్ వార్తా సంస్థ వెల్లడించినది సోవియట్, ఇరానియన్ సరిహద్దులలోని అస్తారా నగరంలో ఉన్న అమెరికా సైనిక ప్రతినిధి వారందర్నీ అప్పగించారట.

o o o

నాసిక్, జూలై 7

ఎరవాడి సెంట్రల్ జైలులో ప్రస్తుతం యావజ్జీవ కారాగార వాస శిక్ష అనుభవిస్తున్న విష్ణు నాగేష్ మాల్ పాత్రక్ అనే ఖైదీ ఈ యేడాది బి ఎ ఇ. పరీక్షలో రెండవ తరగతిలో ఉత్తీర్ణుడైనాడు. పాత్రక్ జన్మస్థలం నాసిక్.

o o o

బొంబాయి, జూలై 7

కేరళ, మద్రాస్ రాష్ట్రాలలో విషాన్న మరణాలకు సంబంధించిన సంఘటనలపై విచారణ జరపటానికి గాను భారత ప్రభుత్వం నియమించిన త్రైసభ్యకమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి మొన్ననే అందజేసినట్టు తెలియవచ్చినది;

o o o

పారిస్, జూలై 7

ఆల్జీరియా మాజీ గవర్నర్ జనరల్ జాక్స్ సొస్టెల్ ఈరోజున ప్రెంచి సమాచార శాఖా మంత్రిగా నియమించబడినాడు.

o o o

బొంబాయి, జూలై 6

ఇండియా, పాకిస్తాన్ కాల్వ వివాదానికి సంబంధించిన సంభాషణల్లో పాల్గొనటానికిగాను భారత అధికార ప్రతినిధులుగా శ్రీ ఎన్. డి గులాటీ, మరి ముగ్గురు సభ్యులు నేడు ఇక్కడ నుంచి బొంబాయి బైల్దేరి వెళ్ళారు

o o o

లాహోర్, జూలై 7

"కాశ్మీర్ విముక్తిఉద్యమం" అనబడే దానికి అబ్బాస్ స్థానే నాయకుడుగా పనిచేస్తున్న ఖ్వాజా గులామ్ నబీ బల్గార్‌ను ఆజాద్ కాశ్మీర్ పోలీసులు నేడు అరెస్టు చేశారు గత కొన్ని రోజులుగా ఇతడు అజ్ఞాతంలో ఉంటున్నాడు.

o o o

కరాచీ, జూలై 7

ఇక్కడికి ఇరువై మైళ్ళ దూరంలో ఉన్న లాంధీ అనే పారిశ్రామిక నగరంలో సమ్మె సాగిస్తున్న 5 వేల మంది మిల్లు కార్మికులను చెదరగొట్టటానికి గాను కరాచీ పోలీసులు ఈ రోజు లాఠీ ప్రయోగం జరిపారు. 150 మంది కార్మికులకు గాయాలు తగిలినవి, 31 మందిని అరెస్టు కావించారు.

o o o

ఎర్నాకులం, జూలై 7

విషాహారాన్నిభుజించిన కారణంగా మొన్న శుక్రవారం నాడు ఇక్కడి పాలుపోతీలోని ప్రభుత్వ హాస్పటల్లో చేర్పబడిన అరుగురి పిల్లలలోను నేడు ఒకడు చనిపోయాడు. చనిపోయినప్పటికి వాడి వయస్సు మూడు సంవత్సరాల లోపు. పిల్లలలోనికి ఒకేరీతిలో విస్ఫుటత్వం ప్రబలంగా ఈ ప్రమాదం సంభవించినది.

o o o

బొంబాయి సమితి, జూలై 7

అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డుల్లెస్‌తో సంభాషణలు జరపటానికిగాను బొంబాయి సమితి కార్యదర్శి హేమక్ మేలు నేడు వాషింగ్టన్ బైల్దేరి వెళ్లినారు. సంభాషణలు ప్రత్యేకించి లేకపోవు సమస్యపై జరుగవచ్చునని భావించబడుతున్నది.

o o o

ఆగ్రా, జూలై 7

ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు జిల్లాలో గత మూడేళ్ళుగా పంటలు చేతికి వస్తున్నవి. అక్కడ తీవ్రమైన కరువు ప్రమాదం ఏర్పడినదని ప్రభుత్వం వెంటనే మేలుకొని ప్రస్తుతం ఆ ప్రాంతంలోని పరిస్థితులన్నిటిని సమగ్రంగా విచారించాలని ప్రభుత్వోపకులు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ అన్నారు.

o o o

లండన్, జూలై 7

అధికారభాషగా సింహళంతోపాటు తమిళాన్ని కూడా కొంత వరకు వినియోగించటానికి సంబంధించి ఒక శాసనాన్ని ప్రవేశపెట్టే విషయం పై సింహళ ప్రధాని శ్రీ శ్రీ బండారనాయకే ఈ రోజున తన అధికార భవనం (టెంపుల్ ట్రీస్) లో 25 గురు బౌద్ధ గురువులను ఆహ్వానించి వారితో చర్చలు జరిపారు.

o o o

షిల్లాంగ్, జూలై 7

కరిగంజ్ జిల్లానుంచి నాగావిదేశాలు ఆసేక మంది గుంపులు గుంపులుగా పైటికి తరలి వెళ్ళుతున్నట్టు తెలుస్తున్నది. తూర్పు పాకిస్తాన్‌లో వీరికొక బలీయమైన ఆశయం ఏర్పడినదనీ, ఇలా తరలివెళ్ళటంలో ఉద్దేశం అక్కడికి చేరుకోవటంతోనే మేనని అధికారవర్గాలవారు అంటున్నారు.

నిజామాబాద్ రైతుల కష్టనిష్ఠురాలు

కలెక్టరుకు విజ్ఞాపన పత్రం

నిజామాబాద్, జూలై 5

తమ కష్టనష్టాలను కలెక్టరుకు విన్నవించుకొనడానికిగాను వేయిమంది పైగా రైతులు, కొంతమంది స్త్రీలు నేడు జూలై 2వ తేదీన కలెక్టరీ కచ్చేరీ వద్దకు వెళ్ళారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో ఉన్న 'రైతు సంఘ' నాయకులు ఈ రైతు జనానికి నాయకత్వం వహించారు.

ఈ రైతులు నిజామాబాద్ తాలూకాకాకడికి చెందినవారు.

ఈ రైతుల పక్షాన శ్రీయుతులు జి.నర్సారెడ్డి, జమిల్-ఉల్-రహమాన్, రాజేశ్వరగౌడ్, నారాయణగౌడ్ గారలు తరువాత రైతుల పక్షాన కలెక్టరుకు ఒకవిజ్ఞాపనపత్రం సమర్పించారు. భారీఖర్చుతో గ్రామములనుంచి రైతులను వెడలగొట్టడాన్ని ఆపుచేయాలని ఈ విజ్ఞాపన పత్రం కలెక్టరును ప్రార్థించింది, గ్రామపటేలు, పట్వారీ అక్రమాలు చేస్తున్నారని గూడా ఈ విజ్ఞాపన పత్రం ఆరోపణ చేసింది.

రైతు నాయకులు చెప్పినదానిని కలెక్టరు సావధానంగా విన్నారు. త్వరలో ఆ గ్రామానికి వచ్చి విచారణ చేసి, తగినఉత్తరువులు చేస్తానని ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇల్లెందు గీత పారిశ్రామిక సంఘం

ఇల్లెందు, జూలై 6

ఇల్లెందు గీత పారిశ్రామిక సంఘ సమావేశం గత నెల 27వ తేదీన సాయంత్రం శ్రీ నల్లమాసు మల్లయ్యగారి గృహములో జరిగినది- సమావేశమునకు శ్రీ వి. సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

సంఘ కార్యక్రమము మున్నగు విషయాలను చర్చించి యీ దిగువ వారలతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనుట జరిగినది.

అధ్యక్షులు: శ్రీ గాదే నారాయణగారు, కార్యదర్శి శ్రీ నల్లమాసు మల్లయ్య, కోశాధికారి శ్రీ వి. రామస్వామి, కార్యవర్గ సభ్యులు, శ్రీయుతులు బుర్రా చిలకయ్య, ఇల్లెందుల వెంకటయ్య, పల్లెర్ల రాజయ్య, వి సూర్యనారాయణ, కొప్పుల బుచ్చయ్య, చెట్ల రాఘవులు, కొప్పుల రాజయ్య, ఇల్లెందుల వీరమల్లు.

శంకర్‌పల్లిలో వనమహోత్సవం

శంకర్‌పల్లి, జూలై 7

ఈ నెల 1వ తేదీన ఇక్కడ వనమహోత్సవము కడు వైభవముగా జరుపబడినవి. ఉదయము ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు దాదాపు 800 మంది చేతుల్లో మొక్కలు పట్టుకొని వనమహోత్సవ నాదములను చేసుకొంటు గొప్ప ఊరేగింపును తీసారు. ఆ తర్వాత మొక్కలు నాటబడెను. ఆటుపిమ్మట స్థానిక ప్రాథమిక పాఠశాల వద్ద శ్రీ పాడు సోమప్పగారి అధ్యక్షతన బహిరంగ సభజరుపబడెను. వివిధ పక్షాల వనమహోత్సవ ప్రాముఖ్యమును పేర్కొంచి, నాటిన మొక్కలను పెంచుటకు ఉత్సాహకరమైన పలుసూచనలు ఉద్బోధించబడ్డాయి. ఇదే రోజున "పంచాయతీ సమితులు" ప్రారంభమవుతున్నందుకుగాను సంతోషమును వెలిబుచ్చి, పాటి ప్రాముఖ్యతను వివరించారు. మెదక్ జిల్లాలోని ఖుదవ సమితి ఈ ప్రాంతంలో ఏర్పడినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. సాయంకాలము ఆటల పోటీలు నిర్వహించబడి గెలుపొందిన వారికి బహుమతులు పంచబడినవి.

పై కార్యక్రమమును దిగ్విజయమునరించుటలో గ్రామ సేవకులును, యువజన క్లబ్బు వారును, స్థానిక అన్నిరకాల ఉద్యోగ వర్గమున్ను తపాలా సిబ్బందియోద్యోగులున్ను ఉపాధ్యాయ వర్గమువారున్నూ కడు ఉత్సాహముతో చేయూత నొసగిరి.

లండన్‌లో భారత చిత్రకారుల చిత్రాల ప్రదర్శన

లండన్, జూలై 7

న్యూమ్మర్ అనే గ్రంథ ప్రచురణ సంస్థ తన గ్యాలరీలలో 13 శామన్వెల్తు దేశాల చిత్రకారుల చిత్రాలను ప్రదర్శించుచున్నది. ఈ ప్రదర్శన లండన్‌లోని కళాభిమానులను బాగా ఆకర్షించుచున్నది. ఇందులో రాజా, ఫ్రాన్సిస్ న్యూటన్ సోజా అనే ఇద్దరు భారత చిత్రకారుల చిత్రాలు కూడ ప్రదర్శింపబడుతున్నాయి. రాజా ఇండియా, పారిస్‌లలో చిత్ర లేఖనాన్ని అభ్యసించాడు అతని చిత్రాలు వాగపూర్, బరోడా మ్యూజియమ్‌లలో ఉన్నాయి. ఇప్పటి లండన్ ప్రదర్శనలో అతని చిత్రాలు మూడు ప్రదర్శింపబడుతున్నాయి బొంబాయిలో బాగా పేరుగాంచిన ఫ్రాన్సిస్ న్యూటన్ సోజా చిత్రాలు కూడ మూడు ఇప్పటి లండన్ ప్రదర్శనలో ప్రదర్శింపబడుతున్నాయి.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

5-7-1958 మంగళవారం

బంగారు తీగెలు	70-0-0 72-0-0
సన్నబియ్యం కొ॥	66-0-0 78-0-0
దొడ్డు బి॥	55-0-0 56-0-0
బి॥ అక్కుల్లు	57-0-0 62-8-0
19 వసెంబరు	59-0-0 61-0-0
24 వెంబరు బి॥	63-0-0 70-0-0
కుసుమ బి॥	61-0-0 62-0-0
ఢిల్లీలోగాలు బి॥	63-0-0 68-8-0
కె. 12 బియ్యము	62-0-0 62-8-0
జొన్నలు-తెల్లవి	33-8-0 40 12 0
.. చట్టి	37-8-0 —
పసుపు	61-0-0 62-0-0
కందులు	54-0-0 56-12-0
ఎర్రకందులు చి॥	48-12-0 50-0-0
పెసలు	65-0-0 70-0-0
మినుములు	52-4-0 58-4-0
శనగలు	45-8-0 —
ఉలవలు	38-0-0 40-0-0
తెల్లము	33-0-0 48-0-0
మిర్చి	160-0-0 180-0-0
చింతపండు	46-8-0 58-0-0
ఉల్లిగడ్డ	14-0-0 19-4-0
గోధుమలు	65-0-0 78-0-0
కుసుమలు	47-0-0 48-0-0
నువ్వులు	100-0-0 115-0-0
ఇలాతిపలుకు చి॥	58-0-0 64-0-0
ఇలాతిపలుకు పె॥	87-0-0 90-0-0
అమిదాలు	64-0-0 65-0-0
పత్తిగింజలు	84-0-0 85-0-0
మావె 12 నేర్లు	15-12-0 —
కందిపప్పు పె॥	70-0-0 72-0-0
కందిపప్పు చి॥	68-0-0 70-0-0
మినప పప్పు	70-0-0 74-0-0
పెసర పప్పు	75-0-0 79-0-0
శనగ పప్పు	58-0-0 59-0-0
సిరశనగపప్పు	66-0-0 76-0-0
లంక పప్పు	58-0-0 —
ధనియాలు	60-0-0 82-0-0
యిలాతి శాయ	60-0-0 62-8-0

తెబ్బుడ భూమయ్య, నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు,

సిద్దిఅంబర్ బజారు, హైదరాబాద్-వ

ఫోన్ నెం॥ 5280

8-7-1958

తేజాపు బంగారం	106-00
కిసాన్ మార్కు బిళ్లలు	106-25
వెండి తు॥ 100 కి॥	178-00
వెండి తు॥ 1 కి॥	1-81
నవరసు	71-00

ఆకాశవాణి

ఆదివారం, జూలై 10, 1958

హైదరాబాద్

406.4 మీటరు (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-50 సుప్రభాతం 7-00 తెలుగున వార్తలు 7-15 ఎస్. రామకృష్ణ అయ్యర్ 7.45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతపాఠము 8-45 ప్రాంతీయ సంగీతం 9-00 ప్రసార సమాప్తి

12-30 రాత్రి 12-50 మరాఠీలో వార్తలు 1-00 మహిళా మండలి 1-30 లయ విన్యాసం: నిలయవిద్యార్థులు 1-50 తెలుగున వార్తలు 2-00 వాద్య సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము 4-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 8-30 సంగీత సుధ 8-45 పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రసారములు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధన ప్రసంగము) 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము 8-45 గ్రంథ సమీక్ష: బుర్ర వెంకట సుబ్రహ్మణ్యం 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖండ భారత దూరక కార్యక్రమము 10-00 ఘులామ్ మహమ్మద్ బాన్: సారంగి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార భారతి 6-40 భక్తిరంజని తెలుగున వార్తలు 7-15 ఎస్. రామకృష్ణ అయ్యర్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి 1-30 శాస్త్రీయ సంగీత 1-40 హిందీలో

(మిగతా 4వ పేజీలో)

4 1/4 శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1970

జారీచేయబడు ధర నూటికి రు. 99.50

1958 జూలై 15 వ తేదీన ప్రారంభం

చందాలు సుమారు రు. 5 కోట్లు వసూలైనవెంటనే ఋణం తీసుకోవడం ఆపివేయబడుతుంది. ఏ సందర్భంలో కూడా 1958 జూలై 19 తేదీన వ్యాపారం కట్టివేసిన తరువాత ఋణము తీసుకోబడదు.

ఈ ఋణానికి దరఖాస్తులు :

ఎ. బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరులలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను,

బి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను, హైదరాబాదు స్టేట్ బ్యాంకు యొక్క శాఖలు, ట్రెజరీ పే ఆఫీసులలోను,

సి. ఆంధ్రప్రదేశ్‌తో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలు గానీ, హైదరాబాదు స్టేటు బ్యాంకు యొక్క శాఖ గానీ ట్రెజరీ పే ఆఫీసు గానీ లేని చోట్లలో ప్రభుత్వ ట్రెజరీలు సబ్ ట్రెజరీలలోను తీసుకోబడుతాయి.

పూర్తి వివరములను పైన పేర్కొనబడిన ఏ ఆఫీసులనుండి అయినా తెలుసుకోవచ్చును.

మీ రాష్ట్ర అభివృద్ధి ఋణాలలో ఇతోధికంగా పాల్గొనండి

4 1/4 శాతం 1970 రాష్ట్ర ఋణాలు, పాల్గొనడానికి 1958 జూలై 15వ తేదీన ప్రారంభమగును

కెనరా బ్యాంకు ఏ ఏ రాష్ట్రాలలో ప్రాతినిధ్యం వహించబడుతున్నదో ఆ రాష్ట్రాల ఋణాలను ఇతోధికంగా ఈ బ్యాంకు చందా చేస్తుంది.

ఈ రాష్ట్ర ఋణాలలో పాల్గొనడానికి వీలుగా కల్పించుటకై తమ పోషకులకు, ప్రజలకు సమంజసమైన నిబంధనలపై కెనరా బ్యాంకు ఋణాలు నిస్తుంది. అటువంటి ఋణాలపై

(ఎ) పేరును మాత్రం కొంత మార్జిన్ లభిస్తుంది

(బి) 4 1/4 శాతం మాత్రం వడ్డీ లెక్కకట్టబడును

(సి) ఋణాలను 12 సమాన నెల వాయిదాలపై తీర్చివేయవచ్చును.

పూర్తి వివరాలకు, మీకు చేరువలో ఉన్న మా బ్రాంచి మేనేజరును కలవండి

-: మా ఆంధ్రప్రదేశ్ శాఖలు :-

హైదరాబాద్, నిజామాబాద్, సికింద్రాబాద్, వరంగల్

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపన: 1906)

-: అందరికీ తగిన ఒకే ఒక బ్యాంకు :-



మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను

సంరక్షించుకొనటానికి

చార్ మినార్

ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి

చూడటానికి ఇంపుగా ఉండటం, కాలధరలకు దొరకటం, ఎటువంటి ఇటికైనా అనువుగా ఉండటం చార్ మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్ట్సు ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ సిక్సెస్, దక్కన్ ప్లాట్ షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలను కొని లాభం పొందండి

మీకు సమీపంలోనున్న డీలర్లను కలుసుకోండి లేదా నిశ్చిత కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

డబ్బు మిగల్చటానికి ప్రతీది ఇంటివద్దనే కుట్టండి



ఉషా

కుట్టు యంత్రము

తయారు చేయు వారు

ది డైనమిక్ ఇంజనీరింగ్ వర్క్స్

కలకత్తా

హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు

నాథూ లాల్ జీ

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ (ఫోన్ 6415)

గన్ ఫౌండ్రి హైదరాబాదు-వ (ఫోన్: 5118)

ప్రతి ముఖ్య పట్టణము, జిల్లాలో ఏజెంట్లు

కౌన్సిల్ ప్రారంభోత్సవం

(2వ పేజీ తరువాయి)

సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఇలా అన్నారు:

"సంయుక్త మద్రాసు రాష్ట్రం నుంచి విడి పడి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతున్నప్పుడు గాని, తర్వాత మూడేళ్ళు గడిచి విస్తృతాంధ్ర ప్రదేశ్ ఆవతరించినప్పుడుగాని ఇంత వరకు మనం ఎగువసభ లేకుండానే గడుపుకొంటూ వచ్చాం. ఒక రాష్ట్రానికి ఎగువసభ అవసరము కాదా అన్నది వివాదగ్రస్త విషయమే అయితే అటువంటి విషయం సమీక్షించే భారత దేశంలో ప్రస్తుతం అనేక రాష్ట్రాలు ఎగువ సభలను కలిగి ఉన్నవి: ఆదేమాదిరి మన రాష్ట్రంలో యీ డా ఎగువసభను ఏర్పాటు చేయ్యాలనే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆధిక మెజారిటీతో తీర్మానం చేసి కేంద్రాన్ని కోరినది.

'ఆంధ్రప్రదేశ్ ఎగువసభలో ఆమాటకు తగినట్టు మైనారిటీ వర్గాలవారికి స్త్రీలకు, సమాజంలోని ఇతర వర్గాలకు చెందిన ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇవ్వబడినది. ఎగువ సభను "పెద్దల సభ"అంటారు. కాని రాష్ట్ర ఎగువసభలో పిన్నలు అనేక మంది ఉన్నారు. స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి చురుకైన యువకులు అనేక మంది ఎగువసభకు ఎన్నుకొనబడ్డారు.

"దిగువసభలో తప్పులేకపోతే ఒక గితే అనుభవజ్ఞులైన రాజకీయజ్ఞులతో కూడిన ఎగువసభ వాటిని సరిదిద్ద గలదు.

"గత సంవత్సరాలుగా నిరాటంకమైన సేవా జీవితాన్ని కలిగి ఆంధ్ర పితామహులుగా గలుగు కెక్కిన శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఎగువసభలోని అధ్యక్షులుగా ఎన్నికైనందుకు ఆంధ్ర ప్రదేశం ఎంతైనా గర్విస్తున్నది. నిజానికి

ప్రభుత్వ భూముల అక్రమ స్వాధీనం

సెలక్టు కమిటీకి బిల్లు నివేదన

హైదరాబాద్, జూలై 7

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు మద్రాసు భూముల అతిక్రమణ(సవరణ) బిల్లును 18 మంది సభ్యులుగల సెలక్ట్ కమిటీకి నివేదించటానికి అంగీకరించినది.

బిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీయుతులు ఎమ్. నాగిరెడ్డి, బి. శంకరయ్య, డి. నర్సయ్య, స్వతంత్ర సభ్యుడు శ్రీ బస్వ మాణయ్య సంయుక్తంగా ప్రతిపాదించారు

సెలక్టు కమిటీ అధ్యక్షుడుగా రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారిని స్పీకర్ నామినేట్ చేశారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో భూముల అతిక్రమణకు సంబంధించిన చట్టాలను సమన్వయపరచటమే ఈ బిల్లు యొక్క ప్రధానోద్దేశమని శ్రీ కళా వెంకటరావుగారు బిల్లును ప్రవేశపెడుతూ వివరించారు. ఈ బిల్లు ద్వారా మద్రాసు చట్టం తెలంగాణాకు వర్తింపజేయ బడుతుంది. తద్వారా హైదరాబాదు భూమి శిస్తు చట్టంలో భూముల అతిక్రమణకు సంబంధించిన నిబంధనలు ఇకముందట చెల్లవు

ఇంతేగాక, ప్రస్తుత సవరణ బిల్లులో అక్రమంగా ఆక్రమించుకొన్న భూములను రైతులకు పంచిపెట్టటానికి, అట్టి భూములపై పంటలను ఇతర మెరవాటిని స్వాధీనం చేసుకొనటానికి తహసీల్దారుకు అధికారమిస్తూ ఒక క్లాజు కూడా చేర్చబడినదని శ్రీ వెంకటరావుగారు అన్నారు ఇంతవరకు ఆ అధికారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లకే ఇవ్వబడినది కొత్తగా చేర్చబడిన మరొక అంశం ద్వారా చట్టం క్రింద తీసుకొనబడిన వర్యలకు సంబంధించి దిగువ అధికారులనుంచి కొన్ని పక్షాలను తెప్పించి పరిశీలించటానికి ప్రభుత్వం అధికారం పొందగలదని శ్రీ వెంకటరావు గారు అన్నారు. ఈ పక్షాలను పరిశీలించిన తర్వాత వాటిపై ప్రభుత్వం తగు ఉత్తర్వులను జారీ చేయవచ్చును

బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, మద్రాసు చట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయటంలో ప్రభుత్వం తెలంగాణాలోని కలెక్టర్లకు న్యాయ నిర్వహణాధికారాలను దత్తం చేస్తున్నదని శ్రీ బదలం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు. హైదరాబాద్ చట్టంలో కట్టి ఏర్పాటు లేదు. దీనివల్ల అనేక కష్టాలు ఎదురుగలవని, పేళ్ళ తరబడి ప్రభుత్వ భూములను సాగు చేసుకొంటున్న స్వంత భూమి లేని పేదవారు కూడా వెళ్ళగొట్టబడే ప్రమాదం ఏర్పడగలదని శ్రీ ఎల్లారెడ్డి గారు అన్నారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో సవరణలు మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. ఎలమందారెడ్డి అన్నారు.

తర్వాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. వి. రాజ్యేశ్వరరావుగారు మాట్లాడుతూ, సాధారణంగా ప్రభుత్వ భూములను అక్రమించు కొన్నవారు ధనికులే కాని బీదవారు కారని అన్నారు

[illegible] భూములను ఆక్రమించు కొన్న మాట కూడా వాస్తవమే. వారినికూడా అట్టి భూముల నుంచి వెళ్ళ గొట్టడం అవసరమే.

భూములనుంచి రైతులను వెళ్ళగొట్టటానికి, పంటలను స్వాధీనంచేసుకొనటానికి సంబంధించిన అధికారాలను తహసీల్దారుకు ఇవ్వరాదని శ్రీ కె. [illegible] రెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీ వేముల కూర్మన్నయ్య (కాం.) కూడా శ్రీ కోటిరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

హరిజనులకు భూములను ఇవ్వటానికి బదులు ఈ బిల్లు వారిని భూముల నుంచి వెళ్లగొడుతుందని శ్రీ సి. నాగేశ్వరరావు (కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం హరిజనులకు భూములనివ్వటం లేదని అన్నారు రాజకీయ బాధితులకు భూములను పంచిపెట్టే విషయంగురించి విచారణ జరపటానికి ప్రభుత్వం నియమించిన కమిటీ రనసిపేటకలో ఒకగుంటూరు జిల్లాలోనే భూస్వాములు 23,000 ఎకరాల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొన్నారని తెలిసినది. సదరు భూస్వాములనుంచి అట్టి భూములను వెళ్లగొట్టవలసినదిగా శ్రీ శ్రీనివాసరావుగారు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీయుతులు బి. గంగారెడ్డి (సోషలిస్టు), ఉప్పలపాటి నరసయ్య (కమ్యూనిస్టు) కూడా మాట్లాడారు

చర్చకు సమాధానమిస్తూ, ఈ బిల్లు కేవలం ప్రభుత్వ భూముల అక్రమ స్వాధీనానికి సంబంధించినది కాగా, సభ్యులు భూముల పంపకానికి సంబంధించిన ప్రభుత్వ విధానంపై ప్రసంగించటం జరిగిందని అన్నారు, భూముల అక్రమ స్వాధీనానికి సంబంధించి ఉభయ ప్రాంతాలలో ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను సమన్వయ పరచటమే ఈ బిల్లు యొక్క ప్రధానోద్దేశమని శ్రీ వెంకటరావుగారు బిల్లును ప్రవేశపెడుతూ వివరించారు. ఈ బిల్లు ద్వారా మద్రాసు చట్టం తెలంగాణాకు వర్తింపజేయ బడుతుంది. తద్వారా హైదరాబాదు భూమి శిస్తు చట్టంలో భూముల అతిక్రమణకు సంబంధించిన నిబంధనలు ఇకముందట చెల్లవు

ఇంతేగాక, ప్రస్తుత సవరణ బిల్లులో అక్రమంగా ఆక్రమించుకొన్న భూములను రైతులకు పంచిపెట్టటానికి, అట్టి భూములపై పండించిన పంటను ఇతర మెరవాటిని స్వాధీనం చేసుకొనటానికి తహసీల్దారుకు అధికారమిస్తూ ఒక క్లాజు కూడా చేర్చబడినదని శ్రీ వెంకటరావుగారు అన్నారు ఇంతవరకు ఆ అధికారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లకే ఇవ్వబడినది కొత్తగా చేర్చబడిన మరొక అంశం ద్వారా చట్టం క్రింద తీసుకొనబడిన వర్యలకు సంబంధించి దిగువ అధికారులనుంచి కొన్ని పక్షాలను తెప్పించి పరిశీలించటానికి ప్రభుత్వం అధికారం పొందగలదని శ్రీ వెంకటరావు గారు అన్నారు. ఈ పక్షాలను పరిశీలించిన తర్వాత వాటిపై ప్రభుత్వం తగు ఉత్తర్వులను జారీ చేయవచ్చును

బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, మద్రాసు చట్టాన్ని తెలంగాణాకు వర్తింపజేయటంలో ప్రభుత్వం తెలంగాణాలోని కలెక్టర్లకు న్యాయ నిర్వహణాధికారాలను దత్తం చేస్తున్నదని శ్రీ బదలం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు. హైదరాబాద్ చట్టంలో కట్టి ఏర్పాటు లేదు. దీనివల్ల అనేక కష్టాలు ఎదురుగలవని, పేళ్ళ తరబడి ప్రభుత్వ భూములను సాగు చేసుకొంటున్న స్వంత భూమి లేని పేదవారు కూడా వెళ్ళగొట్టబడే ప్రమాదం ఏర్పడగలదని శ్రీ ఎల్లారెడ్డి గారు అన్నారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో సవరణలు మరో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. ఎలమందారెడ్డి అన్నారు.

తర్వాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. వి. రాజ్యేశ్వరరావుగారు మాట్లాడుతూ, సాధారణంగా ప్రభుత్వ భూములను అక్రమించు కొన్నవారు ధనికులే కాని బీదవారు కారని అన్నారు

[illegible] భూములను ఆక్రమించు కొన్న మాట కూడా వాస్తవమే. వారినికూడా అట్టి భూముల నుంచి వెళ్ళ గొట్టడం అవసరమే.

భూములనుంచి రైతులను వెళ్ళగొట్టటానికి, పంటలను స్వాధీనంచేసుకొనటానికి సంబంధించిన అధికారాలను తహసీల్దారుకు ఇవ్వరాదని శ్రీ కె. [illegible] రెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీ వేముల కూర్మన్నయ్య (కాం.) కూడా శ్రీ కోటిరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

హరిజనులకు భూములను ఇవ్వటానికి బదులు ఈ బిల్లు వారిని భూముల నుంచి వెళ్లగొడుతుందని శ్రీ సి. నాగేశ్వరరావు (కమ్యూనిస్టు) అన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, ప్రభుత్వం హరిజనులకు భూములనివ్వటం లేదని అన్నారు రాజకీయ బాధితులకు భూములను పంచిపెట్టే విషయంగురించి విచారణ జరపటానికి ప్రభుత్వం నియమించిన కమిటీ రనసిపేటకలో ఒకగుంటూరు జిల్లాలోనే భూస్వాములు 23,000 ఎకరాల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొన్నారని తెలిసినది. సదరు భూస్వాములనుంచి అట్టి భూములను వెళ్లగొట్టవలసినదిగా శ్రీ శ్రీనివాసరావుగారు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీయుతులు బి. గంగారెడ్డి (సోషలిస్టు), ఉప్పలపాటి నరసయ్య (కమ్యూనిస్టు) కూడా మాట్లాడారు

చర్చకు సమాధానమిస్తూ, ఈ బిల్లు కేవలం ప్రభుత్వ భూముల అక్రమ స్వాధీనానికి సంబంధించినది కాగా, సభ్యులు భూముల పంపకానికి సంబంధించిన ప్రభుత్వ విధానంపై ప్రసంగించటం జరిగిందని అన్నారు, భూముల అక్రమ స్వాధీనానికి సంబంధించి ఉభయ ప్రాంతాలలో ప్రస్తుతం అమలు

రాంపొందర్ల పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూలై 8

విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కళాశాల నుంచి జూన్ లో నిర్వహించిన రాంపొందర్ల పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులైనారు:

ద్వితీయ శ్రేణి:

1, 2, 4, నుంచి 9, 11, 13, నుంచి 32, 34, 37, 39, 40, 43, 48, 45, నుంచి 51

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

(1వ పేజీ తరువాయి)

[illegible] కారణమని ఆయన అన్నారు.

పొగాకుపై కొనుగోలుపన్ను

1957 డిసెంబర్ 14వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం పొగాకుపై అదనపు ఎక్సైజ్ పన్ను వసూలుచేస్తున్నదని కనుక రాష్ట్ర ప్రభుత్వం ఆతేదీ నుంచి పొగాకుపై కొనుగోలు పన్నును తొలగించినదని శ్రీ ఎమ్. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు తెలియజేశారు.

మాదకద్రవ్య చట్టం వద్ద 1957 జూన్ 6వ తేదీన సంభవించిన ప్రమాదం

లో ఒక వ్యక్తి మరణించటం జరిగినదని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు శ్రీ ఎస్. వేమయ్య గారికి (కమ్యూనిస్టు) తెలియజేశారు. వరద నిరోధక పథకాలకింద 1955-56 నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి 63 వేల లక్షల రూపాయలు అందజేయ బడ్డాయని అదే మంత్రి గారు తెలియజేశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమఅభివృద్ధి నిమిత్తం నెలకొల్పబడిన 'సెస్ ఫండ్' క్రింద కేంద్ర ప్రభుత్వం 1956-57లో 84.48లక్షల రూపాయలు, 1957-58లో 64.43 లక్షల రూపాయల అప్పు మంజూరు చేసినదని చిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు గారు తెలియజేశారు.

ఏజెన్సీ ప్రాంతాలలోని షెడ్యూల్డ్ తరగతులు, కొండ జాతులకు సంబంధించిన అభ్యర్థులను ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాలలో రిజిస్టర్ చేసుకోవలసిన అవసరం లేకుండానే నేరుగా ప్రభుత్వోద్యోగాలలోకి తీసుకోనచ్చునని ఆయాశాఖల అధికారులకు ఉత్తర్వులు జారీచేయ్య బడ్డాయని శ్రీ మతి వాణీ రామణరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యగారు తెలియజేశారు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

మే నెల వివరాలు

హైదరాబాద్, జూలై 8

1958 మే నెలలో మన రాష్ట్రంలో యూ పథకం క్రింద 6181 మంది కార్మికులు రిజిస్టరైనారు. నెలాఖరుకు భీమా చేసిన వైద్య సౌకర్యాలకు అర్హులైన మొత్తం కార్మికుల సంఖ్య 724.

2166 ప్రసూతి కేసులు సంభవించినట్లు నివేదికలు అందినవి. తాత్కాలిక అంగవైకల్యపు బెనిఫిట్ క్రింద రు. 3,125 లు, శాశ్వత అంగ వైకల్యపు బెనిఫిట్ క్రింద రు. 270 లు చెల్లించబడింది.

[illegible] మొత్తం రు. 86,118 లు చెల్లించబడింది. విస్తృత ఆరోగ్యం బెనిఫిట్ చెల్లింపుల మొత్తం రు. 1,070 లు.

ఈ నెలలో కొత్తగా 17 ప్రసూతి బెనిఫిట్ కేసులు వచ్చినవి. వారికి మొత్తం రు. 2,670 లు చెల్లించబడింది.

1958 సం. పు. ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టంలోని 4,5 అధ్యాయాలు [illegible] హైదరాబాద్, విజయవాడ, ఏలూరు, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్టణం, నెల్లిమర్ల, చట్టపలస కేంద్రాలలో అమలు జరుగుతున్నవి.

బొంబాయి, మైసూర్ సరిహద్దు సమస్య

ముఖ్యమంత్రులమధ్య ఏకాభిప్రాయం కుదరకపోగా మండల సమితి సలహా కోరాలని నిర్ణయం

బొంబాయి, జూలై 8

బొంబాయి, మైసూర్ సరిహద్దు సమస్యను త్వరలోనే సమావేశం కానున్న పక్షాన మండల సమితికి సమర్పించాలని బొంబాయి ముఖ్య మంత్రి శ్రీ వై. బి. ఛవాన్, మైసూర్ ముఖ్య మంత్రి శ్రీ బి. డి. జెట్టి నిర్ణయించారు.

ఉభయ ముఖ్యమంత్రులు ఈ సమస్యపై నేడిక్కడ చర్చలు జరపగా ఏకాభిప్రాయం కుదరనందున ఈ నిర్ణయం చేశారు.

సంభాషణల అనంతరం విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ ఛవాన్ తమ ఉభయుల అభిప్రాయాలలో ఎక్కడా పొలికలే లేవని అన్నారు.

ప్రతిపక్షసభ్యుల వాకౌట్

(1వ పేజీ తరువాయి)

మణ చట్టాన్ని తెలంగాణాకు విస్తరింపజేయటానికి ఒకబిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టబడి సెలెక్టు కమిటీకి సమర్పించబడినది. దానిపై తాత్కాలిక రూలింగ్ నిస్తూ స్పీకర్ సెలెక్టు కమిటీ మూలచట్టం లోని అంశాలన్నింటిని పరిశీలించవచ్చునని అన్నారు, ఈ విషయంపై రూలింగ్ ఇవ్వడానికి పూర్వపు దృష్టాంతా లేవీ లేనందున తామీ తాత్కాలిక రూలింగ్ నిచ్చామని తుది రూలింగ్ తర్వాత ఇస్తామని స్పీకర్ అన్నారు.)

సుందరయ్య గారు వెలిబుచ్చిన అభిప్రాయానికి సమాధాన మిస్తూ ఆయన తన ఇష్టం వచ్చిన విధంగా వ్యాఖ్యానించ వచ్చును కాని ప్రభుత్వం బిల్లును ఉపసంహరించ డానికి కారణం ఆదేనని అంటగట్టటానికి ప్రయత్నించే అధికారం ఆయనకు లేదని శ్రీ కళా అన్నారు.

స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తర్వాత, కారణమేదీ తెలుపకుండానే ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోదలచినదంటే రూలింగ్ ఫలితంగానే ఆలా నిర్ణయించినదని అనుకోక మరోవిధంగా అనుకోడానికి ఆస్కారమే లేదని సుందరయ్య అన్నారు.

ఈబిల్లులో కొన్ని లాభదాయకమైన అంశాలున్నాయి కనక ఉపసంహరించుకుంటామనే ఆలోచనపై పునర్విచారణ జరపాలని సుందరయ్యగారు మంత్రిని కోరారు.

శ్రీ కొండాలక్ష్మణ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ ఈబిల్లు ఉపయోగకరమైనదనిఅన్నారు. భూములను స్వాధీనం చేసుకొనే కార్యక్రమంలో ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో మితిమీరిన ఆలస్యం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఆయనకూడా మంత్రిగారిని తమ అభ్యర్థనను ఉపసంహరించు కోవాలని కోరారు, ఈ బిల్లులాటిదే అయినమరో బిల్లుపై స్పీకర్ ఇచ్చిన రూలింగ్ దృష్ట్యా ఈబిల్లు ఈరోజున ఆమోదించ బడుతుందని చెప్పడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందనిఅంటూ ఈబిల్లు ఈరోజు ఆమోదింపబడకుండాఅడ్డంకులుకల్పించవద్దని ఆయన ప్రతిపక్షానికి విజ్ఞప్తి కూడాచేశారు.

సోషలిస్టుసభ్యుడు శ్రీ పి. నరసింగరావుకూడా బిల్లును ఉపసంహరించరాదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారుకూడా బిల్లును ముందుకు సాగనివ్వాలన్నారు.

కొన్నిఇబ్బందు లున్నందువల్ల వాటిని అధిగమించడానికే తాము ఈబిల్లును ఉపసంహరించుకోదలచామని, వేరేకారణమేమీలేదని శ్రీ కళా వెంకటరావు అన్నారు. స్పీకర్ రూలింగ్‌ను తాము పూర్తిగా అంగీకరించామని, దానికి కట్టుబడి ఉంటామని అన్నారు. తర్వాత తమ మోషన్ పై డివిజన్ జరగాలని కోరారు.

అల్వాల్‌లో సభ

(1వ పేజీ తరువాయి)

టుందనటం నిర్వివాదమని అన్నారు.

రష్యన్, జర్మన్, ఫ్రెంచి, ఇంగ్లీషు భాషలలోని పదజాలాన్ని మనభాషలో చేర్చుకోవచ్చును గాని అలా చేయడం ద్వారా ఒక భాషను వృద్ధిపరచడం సాధ్యం కాజాలదని, ఆభాషలలో కూడా దేనికదే ప్రత్యేక వైజ్ఞానిక, సాంకేతిక పదజాలం ఉన్నదని, మన భాషలకు మనం కూడా ఇలాటి పదజాలాన్ని సృష్టించుకోవాలని ఆయన అన్నారు.

ఉచితంగా బోధన

సంస్కృత విద్యాబోధన పీఠాంతం వరకు ఉచితంగా జరగాలని రాష్ట్రపతి సలహా ఇచ్చారు. విశ్వవిద్యాలయందుకు పరిశోధన పుచ్చుకొనటం పూర్వభాగాలలో నీచంగా పరిగణింపబడేదని ఆయన అన్నారు, ఈ కాలంలో మాత్రం ఇది సాధ్యం కాజాలదు, పండితులు కూడా బతకాలి కదా! అందుచేత ఖర్చంతా యాజమాన్యం వారే భరించాలని ఆయన అన్నారు.

సంస్కృత బోధనలో ప్రాచీన పద్ధతిని వదులుకోరాదని కూడా రాష్ట్రపతి ఉద్ఘాటించారు. ఆ పద్ధతిలో విద్యాబోధన చేయ గలవారు దేశంమొత్తం మీద చాలా తక్కువ మందే ఉండవచ్చునని, ఎక్కువ మందికి ఆ పద్ధతిలో బోధనచేయడం సాధ్యపడకపోతే, ఆ పద్ధతి తుదముట్టకుండా ఉండడానికి కొందరికైనా ఆ పద్ధతిని బోధించాలని ఆయన అన్నారు,

అంతకు ముందు రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ నేషనల్ ఫిజిక్స్ లేబొరేటరీస్ డైరెక్టర్, సంస్కృత విద్యా సమితి సభ్యుడు అయిన శ్రీ కె.ఎస్. కృష్ణన్ సంస్కృత భాష నశించకుండా పాటు పడవలసిన బాధ్యత ప్రతి వ్యక్తిపైన ఉన్నదన్నారు, సంస్కృతం భవిష్యత్తు ఇప్పుడు మనందానికి ఇచ్చే పోషణపైన ఆధారపడి ఉంటుందని అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. నరసింహా అయ్యంగారు సమితి తరపున భవనాన్ని, భూమిని స్వీకరించారు మహారాజా వారి కుటుంబానికి ఆయన జోహారు అర్పించారు.

సందేశాలు

ఈ సందర్భంలో సమితిని అభినందిస్తూ కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు, లోక సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు కేంద్ర హోం వ్యవహార శాఖ మంత్రి శ్రీ లెఖవాడ గోపాలరెడ్డి, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేదిగారలు సందేశాలు పంపారు.

ఈ ఆస్తిని ఆందజేస్తూ డాక్టర్ మదన్ గోపాల్ గారు శ్రీ కిషన్ ప్రసాద్ గొప్ప ఆధ్యాత్మికవాది అని అన్నారు ఆయన ఇర్వురు నిజాములకు ప్రధానిగా 21 సంవత్సరాలుగా పనిచేశారని అన్నారు.

ఇక్కడ స్థాపించబడనున్న సంస్కృత విశ్వవిద్యాలయం సమర్థవంతంగా నడపడానికిగాను నిజాము ఇతర ప్రముఖులు ఘనంగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు

సమితి కార్యదర్శి శ్రీ సౌందరరాజన్ కృతజ్ఞత అర్పించారు.

ఆరంభంలో రాష్ట్రపతి రాగానే వేదమంత్రాలతో ఆయన ఆహ్వానించబడినారు తర్వాతఆయనకు మహారాజా కిషన్ ప్రసాద్ వంశీయులు పరిచయం చేయబడినారు.

భారత అణు శాస్త్రజ్ఞునకు రూథర్‌ఫోర్డ్ స్కాలర్‌షిప్

లండన్, జూలై 7

ప్రస్తుతం కెనడా జాతీయ పరిశోధన మండలిలో పనిచేస్తున్న భారత అణుశాస్త్రజ్ఞుడు డాక్టర్ ఆర్. సి. కుమార్ గారిని, రూథర్‌ఫోర్డ్ స్కాలర్ గా బిటన్ రాయల్ సొసైటీ నియమించింది ఈ సంవత్సరం నవంబరు మొదలుకొని మూడు సంవత్సరాల పాటు ఈ స్కాలర్‌షిప్ ఉంటుంది. లండన్ యూనివర్శిటీ కాలేజీలో అణువుల మీద డా॥ కుమార్ పరిశోధన కొనసాగించటానికి ఈ స్కాలర్‌షిప్ వీలు కలిగిస్తుంది.

శ్రీహరికోట అడవులలో యూకలిప్టస్ చెట్ల పెంపకం

హైదరాబాద్, జూలై 8

నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట రిజర్వ్ అడవులలో 100 ఎకరాల విస్తీర్ణంలో యూకలిప్టస్ అంటు మొక్కలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వంఒక పథకాన్నిరూపొందించింది.

ఈ పథకానికై 1958-59 లో 10 వేలరూపాయలు. 1959-60 లో 12.0 రూపాయలు ఖర్చుకాగలవు.

ఆకాశవాణి

(2వ పేజీ తరువాయి)

వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వయోలిన్: నిలయవిద్వాంసుడు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 వయోలిన్: నిలయవిద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధన పరంగము 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 ఆంధ్రదేశపు జానపద గీతాలు 8-55 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సుగమ సంగీత్ 9-30 ఆశల భారత రూపక కార్యక్రమము 10-00 సంగీత నాటికా గీతాలు 10-30 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

ప్రేక్షక లోకాన్ని ఉర్రూతలూగిస్తున్న అద్భుతమైన చిత్రం

ప్రతిభా వారి

దొంగలున్నారు జాగ్రత్త!



నటీనటులు: అక్కినేని, జి. వరలక్ష్మి, గిరిజ, హేమలత, గుమ్మడి, చదలవాడ, రాజబాబు, రమణారెడ్డి, సి.ఎస్.ఆర్, బాలకృష్ణ, రమణారావు, శివరావు, శివరాం

రమణ హైదరాబాద్ వైభవ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

ఇంకా రాజరాజేశ్వరి వరంగల్

(Cima) — పూర్ణా రిలీజ్ —

అశేష ప్రజాదరణ పొందుచున్న చిత్రం!

జలరుహా వారి

రాజనందిని

నటీనటులు: జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు, ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజబాబు, రాజశ్రీ, మహాలక్ష్మి

దర్శకత్వం వేదాంతం రాఘవయ్య

దీపక్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 5-45, 9-30 నేడు 2 ఆటలు: 3-00, 9-30.

త్వరలో రామా టాకీస్ వరంగల్

(Cima) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

ఇంక 2 రోజులు మాత్రమే!

పద్మిని పిక్చర్స్ వారి

బడిపంతులు

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఫోన్: 4549 ఫోన్: 6230

(Bahar) డిస్ట్రిబ్యూటర్స్: చిత్ర డిస్ట్రిబ్యూటర్స్. విజయవాడ

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

నేడే చూడండి

శ్రీరాజరాజేశ్వరి థియేటర్ వారి

చారిత్రక సామాజిక చిత్రం

శ్రీకృష్ణమాయ

(నారద సంసారం)

నాగేశ్వరరావు, రంగారావు, రమణారావు, జమున, చంద్రకళ, సూర్యకాంతం, శశికళ, బేబి

అజంతా సికింద్రాబాద్ రామా వరంగల్

(Trupix) - చక్రమియా రిలీజ్ -

విజయభేరి మ్రోగిస్తున్న 4 వ సంయుక్త వారం!

వినోద ప్రొడక్షన్స్ వారి

మహాదేవి

సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. జి. రామచంద్రన్, వీరప్ప, చంద్రబాబు, మాస్టర్ మురళి

సాగర్ హైదరాబాద్

చిత్రా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

ఇంకా: మార్కండేయ వరంగల్ మోహన్ నిజామాబాద్ భారత్ కరీంనగర్

(Cima) - పూర్ణా రిలీజ్ -

శుక్రవారం 11-7-1958 న బహ్మాండమైన విడుదల!

కథ...స్క్రీన్‌ప్లే...సంగీతం...ప్రణయం...నటన అన్నిటిలోను అసమాన ప్రతిభ కనిపిస్తుంది...

దీప్ అండ్ ప్రదీప్ సమర్పించు

పోలీస్

నటీనటులు: మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, రాజీ మెహరా, దీప్ ఘోష్లా, ఘూమల్, మీర్జా ముషరాఫ్, భగవాన్ (గెస్ట్ ఆర్టిస్టే)

ప్రభాత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

శుక్ర, శని, ఆదివారాలు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

సోమవారం నుంచి గురువారం వరకు ప్రభాత్ టాకీస్‌లో మాత్రమే మధ్యాహ్నం 3-30 గంటలకు ప్రత్యేక మాటినీ

(Trupix)

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarram Jahi Road, Hyderabad, Editor K. S. Subrahmanyam.